RNI-TELTEL/2017/72695

8 అక్టోబర్ 2023

# శుభ తెలంగాణ

ఆదివారం | మేడ్చల్

ఎడిటర్: చంద్రశేఖర్

సంపుటి : 6, సంచిక :215

వెల:3 రూ/-

www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## డీసీసీ అధ్యక్షులకు
# టికెట్ల గండం

13 చోట్ల నుంచి పోటీకి సిద్ధమైన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు

వీరితో పాటు టికెట్ల కోసం పోటీపడుతున్న సీనియర్ నేతలు

ఇప్పటికే మెదక్, మేడ్చల్ డీసీసీ ప్రెసిడెంట్ల రాజీనామా

జాబితా ప్రకటిస్తే ఏమవుతుందో..? ఎవరు పార్టీని వీడుతారో..?

రెబల్ గా పోటీ చేస్తే ఎలా..? ఆందోళనలో కాంగ్రెస్ అధిష్ఠానం!

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులకు టికెట్ల గుబులు పట్టుకుంది. ఏండ్ల తరబడి పార్టీకోసం పనిచేస్తున్న తమను కాదని ఫ్లైట్ లో వచ్చిన వారికి టికెట్లు కేటాయిస్తే తమ పరిస్థితి ఏమిటనే ఆందోళన వారిలో వ్యక్తమవుతోంది. మల్కాజ్ గిరి టికెట్ ను ఆశించిన డీసీసీ అధ్యక్షుడు నంది కంటి శ్రీధర్ భంగపడ్డారు. మల్కాజ్ గిరి టికెట్ ను బీఆర్ఎస్ నుంచి పార్టీలో చేరిన మైనంపల్లి హన్మంతరావుకు కేటాయిస్తుండటంతో ఆయన పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే.మెదక్ టికెట్ ఆశించిన మెదక్ డీసీసీ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి కూడా టికెట్ ను మైనం పల్లి రోహిత్ ఇస్తున్నట్టు తెలియడంతో రాత్రి రాత్రే పార్టీ మారారు. ఈ పరిణామాలు మిగతా డీసీసీల అ ధ్యక్షులను వెంటాడుతున్నాయి. ఆదిలా బాద్ టికెట్ ను డీసీసీ అధ్యక్షుడు సాజిద్ ఖాన్ ఆశిస్తున్నారు. ఆ స్థానం నుంచి కంది శ్రీనివాస్ రెడ్డి గట్టిగా ప్రయత్నం చేస్తున్నారు. ఓ దశలో ఆయనకు టికెట్ ఖరారైందన్న వాట్సాప్ గ్రూపుల్లో చక్కర్లు కొడుతుం డటం గమనార్హం. జనగామ టికెట్ ను డీసీసీ అధ్యక్షుడు



కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆశిస్తున్నారు. ఇదే స్థానం నుంచి పీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య బరిలోకి దిగాలనుకుంటు న్నారు. ఇద్దరు ముఖ్యనేతలే కావడంతో ఎవరికి టికెట్ ఇవ్వాలన్న మీమాంస స్క్రీనింగ్ కమిటీని వెంటాడుతున్నది. సికింద్రా బాద్ డీసీసీ అధ్యక్షుడిగా అనిల్ కుమార్ యాదవ్ కొనసాగు తున్నారు. ఆయన బరిలోకి దిగాలను కున్న ముషీరాబాద్ సెగ్మెంట్ నుంచి అనిల్ కుమార్ తండ్రి అంజన్ కుమార్ యాదవ్ దరఖాస్తు చేసుకున్నారు. దీంతో ఆయన సైలెంటయ్యారు.

ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డి టికెట్ కోసం తీవ్ర స్థాయిలో ప్రయత్నాలు చేస్తున్నారు. అక్కడి నుంచి పీజేఆర్ కుమార్తె విజయారెడ్డి పోటీలో ఉన్నారు. ఇద్దరిలో ఎవరికి టికెట్ ఇస్తారు.. ఇస్తే మరొకరు అలకబూనితే ఎలా..? అనే సందేహం హస్తం పెద్దలను వెంటాడుతున్నది. కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ మానకొండూరు టికెట్ ఆశిస్తున్నారు. అదే స్థానం నుంచి జెడ్పీ మాజీ చైర్మన్ ఆరేపల్లి మోహన్ బరిలోకి దిగాలనుకుంటున్నారు. వీళ్లి ద్దరిలో ఎవరికి అవకాశం ఇస్తారనేది చర్చనీయాంశంగా మారింది.

వరంగల్ డీసీసీబీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ వరంగల్ తూర్పు టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ స్థానాన్ని పార్టీ సీనియర్

వివరాలు 2లో..

## గాజాపై యుద్ధాన్ని ప్రకటించిన ఇజ్రాయెల్



- ఇజ్రాయెల్ పై 5 వేల రాకెట్లను ప్రయోగించిన హమాస్ మిలిటెంట్లు
- హమాస్ మిలిటెంట్లు తమ దేశంలో చొరబడ్డారన్న ఇజ్రాయెల్
- దాడులకు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించిన నెతన్యాహు కార్యాలయం

వివరాలు 2లో..

## ఇవాళ ఆయనను రేవంత్ రెడ్డి అనడంలేదు... 'రేటెంత రెడ్డి' అంటున్నారు

రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన కేటీఆర్

ఆనాడు ఓటుకు నోటు... నేడుకు సీటుకో రేటు అంటూ విమర్శలు

కాంగ్రెస్ పార్టీలో పైసలు ఎక్కువ ఉన్నవాళ్లకే టికెట్లు ఇస్తున్నారన్న కేటీఆర్

ఎన్నికలు ముగిసిన మరునాడే రేవంత్ బీజేపీలో చేరతాడంటూ వ్యాఖ్యలు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణ కాంగ్రెస్ చీఫ్ రేవంత్ రెడ్డిపై మంత్రి కేటీఆర్ ధ్వజమెత్తారు. ఇవాళ ఏం జరుగుతోంది రాష్ట్రంలో... ఆనాడేమో ఓటుకు నోటు... నేడు సీటుకో రేటు అంటూ విమర్శనాస్త్రాలు సంధించారు. మీరు చూస్తున్నారు... వివరాలు 2లో..

## నేను మళ్లీ ముఖ్యమంత్రిని అవుతానా?

ప్రజలను అడిగిన మధ్యప్రదేశ్ సీఎం చౌహాన్



- దిండోరీలో నిర్వహించిన ర్యాలీ సందర్భంగా ప్రజల్ని ప్రశ్నలడిగిన సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్
- మంచి ప్రభుత్వాన్నే నడిపిస్తున్నానా? మోదీ పాలన మళ్లీ కోరుకుంటున్నారా? అని ప్రశ్న
- కేంద్ర, రాష్ట్రాలలో బీజేపీ విజయం సాధించాలని భావిస్తున్నారా? అని అడిగిన సీఎం
- సానుకూలంగా స్పందించిన ప్రజలు

వివరాలు 2లో..

## జాకీలు పెట్టినా బీజేపీ లేవదు..కాంగ్రెస్ గెలవదు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రేపో, మాపో BRS మేనిఫెస్టో విడుదల చేస్తామన్నారు మంత్రి హరీష్ రావు. ప్రజలకు ఇంకా ఏం చేయాలని సీఎం కేసీఆర్ ఆలోచిస్తున్నారని చెప్పారు. ఎవరె న్ని కుట్రలు చేసినా హ్యాట్రిక్ మా త్రం సీఎం కేసీఆర్ దే



వివరాలు 2లో..

## ఇజ్రాయెల్ లో ఉగ్రదాడులు
## తీవ్ర దిగ్భాంతి కలిగించాయి

- ఇజ్రాయెల్ పై ఉన్నట్టుండి విరుచుకుడిన హమాస్ మిలిటెంట్ గ్రూపు
- కేవలం 20 నిమిషాల్లో 5 వేల రాకెట్లతో దాడులు
- భీకరస్థాయిలో ప్రతీకార దాడులకు దిగిన ఇజ్రాయెల్
- ఇజ్రాయెల్ కు సంఘీభావం ప్రకటించిన భారత ప్రధాని మోదీ



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** హమాస్ తీవ్రవాద సంస్థకు చెందిన మిలిటెంట్లు పెద్ద సంఖ్యలో ఇజ్రాయెల్ లో చొరబడి విచక్షణ రహితంగా కాల్పులకు పాల్పడుతున్నట్టు వచ్చిన వార్తలపై భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఇజ్రాయెల్ లో ఉగ్రదాడుల వార్తలు తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేశాయని తెలిపారు. ఉగ్రదాడుల్లో బలైన అమాయకుల కుటుంబాలకు, బాధితులకు సానుభూతి తెలుపుతున్నాం అని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విపత్కర పరిస్థితుల్లో ఇజ్రాయెల్ కు సంఘీభావం ప్రకటిస్తున్నామని మోదీ పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ లో స్పందించారు. కొంతకాలంగా ఇజ్రాయెల్-పాలస్తీనా మధ్య పరిస్థితులు నివురుగప్పిన నిప్పులా ఉన్నాయి. అయితే హమాస్ సంస్థ ఈ ఉదయం నుంచి ఇజ్రాయెల్ పై రాకెట్లతో విరుచుకుపడడంతో మళ్లీ ఉద్రిక్తతలు పెచ్చరిల్లాయి.

వివరాలు 2లో..

## టెల్ అవీవ్ నగరానికి విమాన సర్వీసులు రద్దు చేసిన ఎయిరిండియా

ఇజ్రాయెల్ పై హమాస్ మిలిటెంట్ల మెరుపుదాడులు

100 మంది మృతి

ప్రయాణికులు, సిబ్బంది భద్రత తమకు ముఖ్యమన్న ఎయిరిండియా



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఇజ్రాయెల్ పై హమాస్ ఇస్లామిక్ మిలిటెంట్ గ్రూపు మెరుపుదాడులకు పాల్పడడం తెలిసిందే. హమాస్ రాకెట్ దాడులు, కాల్పుల్లో 100 మంది ఇజ్రాయెలీలు మృతి చెందినట్టు అంతర్జాతీయ మీడియా పేర్కొంది. 740 మందికి పైగా గాయాలపాలయ్యారు. అటు, ఇజ్రాయెల్ కూడా పాలస్తీనాలోని హమాస్ స్థావరాలను లక్ష్యంగా చేసుకుని భీకరంగా దాడులు చేస్తోంది. ఇజ్రాయెల్ దాడుల్లో 198 మంది పాలస్తీనా పౌరులు మృతి చెందినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం ఇజ్రాయెల్, పాలస్తీనా మధ్య అత్యంత ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో, ఎయిరిండియా విమానయాన సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. ఢిల్లీ నుంచి ఇజ్రాయెల్ రాజధాని టెల్ అవీవ్ కు విమాన సర్వీసులు రద్దు చేసింది. ఇజ్రాయెల్ పై హమాస్ దాడులను దృష్టిలో ఉంచుకుని ఈ ని ర్ణయం తీసుకుంది. ప్రయాణికులు, సిబ్బంది భద్రత దృష్ట్యా విమా నాలు రద్దు చేశామని ఎయిరిండియా వెల్లడించింది.

## కర్నాటక - తమిళనాడు సరిహద్దులో ఘోర ప్రమాదం



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** కర్నాటక, తమిళనాడు సరిహద్దులో ఘోర ప్రమాదం జరిగింది. అత్తిపల్లిలోని బాణాసంచా తయారీ కేంద్రంలో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 11 మంది మృతిచెందారు. పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాద సమయంలో ఫ్యాక్టరీలో 20 మంది కార్మికులు ఉన్నట్లు తెలుస్తోంది. విషయం తెలియగానే రెస్క్యూ టీమ్? ఘటనా స్థలానికి చేరుకుని.. సహాయక చర్యలు చేపట్టింది.

## కేసీఆర్‌పై పోటీ అంటే పోచమ్మ గుడిముందు పొట్టేలను కట్టేసినట్టే

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** కేసీఆర్ పై పోటీ అంటే పోచమ్మ గుడిముందు పొట్టేలను కట్టేసినట్టేనని మంత్రి కేటీఆర్ అన్నారు. కామారెడ్డిలో కేసీఆర్ పోటీ ప్రకటన రాగానే ప్రతిపక్షాల గుండెల్లో రైళ్లు పరిగెత్తాయని తెలిపారు. కామారెడ్డిలో కొడితే ప్రతిపక్షాల దిమ్మ తిరిగి మైండ్

వివరాలు 2లో..



## కేసీఆర్‌ది డబుల్ గేమ్

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ముఖ్య మంత్రి కేసీఆర్ కు రాజకీ య భిక్ష పెట్టింది కాంగ్రెస్ పార్టీయే అన్నారు మాజీ మంత్రి షబ్బీర్ అలీ. కేసీఆ ర్ కంటే ముందే తానే మం త్రిని అయ్యానని చెప్పారు. తక్కువ దూరంలో

వివరాలు 2లో..



# డీసీసీ అధ్యక్షులకు టికెట్ల గండం

- మొదటి పేజి తరువాయి

నాయకురాలు మాజీ మంత్రి కొండా సురేఖ ఆశిస్తున్నారు. సురేఖకు దాదాపుగా ఖరారైపోయినట్టు ప్రచారం జరుగుతోంది. ఖమ్మం డీసీసీ అధ్యక్షుడు దుర్గా ప్రసాద్ టికెట్ రేసులో ఉ న్నారు. ఆయన ఖమ్మం స్థానాన్ని ఆశిస్తున్నారు. ఈ సీటు కోసం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు పోటీ పడుతున్నారు. వీరిలో ఒకరికి పాలేరు, మరొకరికి ఖమ్మం సీటు కేటాయిస్తారని ప్రచారం జరుగుతోంది. అదే జరిగితే దుర్గా ప్రసాద్ అలకబూనే అవకాశం ఉంది. ఆయనను బుజ్జగించడం ఇప్పుడు అధిష్టానం ముందున్న పెద్ద టాస్క్. నారాయణపేట డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి ముదిరాజ్ మక్తల్ టికెట్ ఆశిస్తున్నారు. ఇందుకోసం ఆయన తన వంతు ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఇదే స్థానాన్ని ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో చేరిన సీత దయాకర్ రెడ్డి కుమారుడు కోరుతున్నారు. హనుమకొండ డీసీసీ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి వరంగల్ పశ్చిమ టికెట్ ఆశిస్తున్నారు. ఇందుకోసం తన వంతు ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఇదే స్థానంపై సీనియర్ నాయకులు జంగా రాఘవరెడ్డి, వేం నరేందర్ రెడ్డి కన్నేశారు. వీళ్లిద్దరూ టికెట్ కోసం గట్టిగా ప్రయత్నం చేస్తున్నారు.

నిజామాబాద్ డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి తన సొంత నియోజకవర్గం బాల్కొండ నుంచి బరిలోకి దిగేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్న తరుణంలో ఆరెంజ్ ట్రావెల్స్ అధినేత సునీల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన బాల్కొండ టికెట్ ఇస్తామన్న హామీతోనే పార్టీలో చేరినట్టు ప్రచారం జరుగుతోంది. అదే జరిగితే దశాబ్దాల పాటు పార్టీకి సేవలు చే సిన తన పరిస్థితి ఏమిటనే ఆందోళన మోహన్ రెడ్డిలో వెంటాడుతోంది. మహబూబ్ నగర్ డీసీసీ అధ్యక్షుడు జీ మధుసూదన్ రెడ్డి దేవరకద్ర టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ స్థానం నుంచి ప్రదీప్ గౌడ్ బలంగా ప్రయత్నిస్తున్నారు. మక్తల్ లో పోటీకి అవకాశం దక్కని పక్షంలో దేవరకద్ర టికెట్ నైనా తన కుమారుడికి కేటాయించాలని మాజీ ఎమ్మెల్యే సీత దయాకర్ రెడ్డి కాంగ్రెస్ అధిష్టానాన్ని కోరుతున్నారు. మరో కీలకమైన జిల్లా పెద్దపల్లి. ఈ జిల్లాలోని కీలకమైన రామగుండం స్థానాన్ని డీసీసీ అధ్యక్షుడు రాజ్ ఠాకూర్ ఆశిస్తున్నారు. ఇక్కడి నుంచే కాంగ్రెస్ సీనియర్ నేత జనక్ ప్రసాద్, మరో నాయకులు వేణుగోపాల్ పోటీ చేయాలని భావిస్తున్నారు. వీరిలో టికెట్ ఎవరిని వరిస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

**కత్తిమీద సామే..**

సామాజిక సమీకరణాలు, సర్వేలు, దశాబ్దాలుగా పార్టీకి పనిచేసిన వారిని, గెలిచే అభ్యర్థులను బేరీజు వేసుకొని టికెట్లు కేటాయించడం కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీకి పెద్ద సవాలుగా మారింది. టికెట్ దక్కని వాళ్లు రెబల్ గా బరిలోకి దిగినా.. ప్రత్యర్థి పార్టీలో చేరి పోటీ చేసినా ఆ స్థానాన్ని వదులుకోవాల్సి వస్తుందన్న భయం రాష్ట్ర కాంగ్రెస్ పెద్దలను వెంటాడుతున్నది. ఇప్పటికే ఇద్దరు డీసీసీ అధ్యక్షుడు రాజీనామాలు చేసిన నేపథ్యంలో ప్రతి అంశాన్నీ స్క్రీనింగ్ కమిటీ నిశితంగా పరిశీలిస్తున్నదని తెలుస్తోంది. జాబితా బయటికి వచ్చాక ఎంత మంది పార్టీ మారతారు..? ఎవరెవరు రెబల్ గా నిలబడతారు అనేది తేలనుంది.

# కేసీఆర్‌పై పోటీ అంటే పోచమ్మ గుడిముందు పొట్టేలను కట్టేసినట్టే

- మొదటి పేజి తరువాయి

బ్లాక్ కావాలని చెప్పారు. ఇక్కడ కేసీఆర్ గెలుపు ఖాయమైంది.. తేలాల్సింది మెజార్టీయేనని వ్యాఖ్యానించారు. ఈ ఎన్నికతో దక్షిణ భారతదేశంలోనే సీఎం కేసీఆర్ సరికొత్త రికార్డు సృష్టిస్తారని పేర్కొన్నారు. నెర్రెలు బారిన నేలలో పచ్చని పంటలు పండించాలన్నదే కేసీఆర్ ధ్యేయమని తెలిపారు. కేసీఆర్ ఏ నిర్ణయం తీసుకున్నా బలమైన ఆశయం.. ధృడమైన సంకల్పం ఉంటుందని అన్నారు.

కామారెడ్డిలో సీఎం కేసీఆర్ పోటీపై దేశమంతా ఆసక్తి చూపుతుందని మంత్రి కేటీఆర్ అన్నారు. సీఎం కేసీఆర్ ను కామారెడ్డి ప్రజలు గుండెల నిండుగా ఆశీర్వదించాలని కోరారు. 8 మండలాల్లో స్థానిక ఎన్నికల్లో క్లాన్ స్వీప్ చేశామన్నారు.

దక్షణ భారతదేశంలోనే హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ రికార్డు సృష్టించబోతున్నారని తెలిపారు. కేసీఆర్ పథకాల కోసం మహారాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు.

కామారెడ్డి నియోజకవర్గానికి చాలా చరిత్ర ఉందని మంత్రి కేటీఆర్ అన్నారు. కామారెడ్డి నియోజకవర్గం ఉద్యమ స్ఫూర్తిని తెచ్చిందని చెప్పారు. జలసాధన ఉద్యమానికి సీఎం కేసీఆర్ కామారెడ్డిలో శ్రీకారం చుట్టారని తెలిపారు. తెలంగాణ ఉద్యమానికి నిధుల సేకరణకు కామారెడ్డిలోనే ప్రారంభమైందని వ్యాఖ్యానించారు. 2004 లో పొత్తులో భాగంగా కామారెడ్డిలో కాంగ్రెస్ కు అవకాశం ఇచ్చామని మంత్రి కేటీఆర్ చెప్పారు. ప్రతీ నాయకుడు స్థానిక బూత్ లో మెజార్టీకి కృషి చేయాలని ఆయన కోరారు. ప్రతి గ్రామం, వార్డులో మేనిఫెస్టో తయారు చేయాలని చెప్పారు. అవసరమైన నిధులు మంజూరు చేస్తామన్నారు. 2001 లో జలదృశ్యం నుంచి తెలంగాణ ఉద్యమ సందేశంతో కామారెడ్డి కదిలారని వివరించారు. ముదిరాజ్ లకు మరిన్ని అధికారిక పదవులు ఇస్తామన్నారు.

# ఇవాళ ఆయనను రేవంత్ రెడ్డి అనడంలేదు... 'రేటెంత రెడ్డి' అంటున్నారు

- మొదటి పేజి తరువాయి

కాంగ్రెస్ పార్టీలో చాలా లొల్లి జరిగింది... పైసలు ఎక్కువ ఉన్నవాళ్లకే టికెట్లు ఇస్తున్నారు అని కేటీఆర్ ఆరోపించారు. టికెట్లు అమ్ముకుంటున్నారని కాంగ్రెస్ నేతలే అంటున్నారు... జరుగుతున్న పరిణామాలతో మొన్న మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, నిన్న మెదక్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి రాజీనామా చేసి నా సమక్షంలోనే బీఆర్ఎస్ లో చేరారు అని వెల్లడించారు. ఇవాళ ఆయనను రేవంత్ రెడ్డి అనడంలేదు.. రేటెంత రెడ్డి అంటున్నారు... పాపం కాంగ్రెస్ పార్టీకి అలాంటి పరిస్థితి వచ్చింది అంటూ కేటీఆర్ వ్యంగ్యం ప్రదర్శించారు. మరో విషయం కూడా రాసిపెట్టుకోండి... ఎన్నికలైన మరునాడే గెలిచిన పదో పన్నెండు మందో ఎమ్మెల్యేలతో కలిసి ఇదే రేవంత్ రెడ్డి బీజేపీలోకి జంప్ చేయకపోతే నన్ను నిలదీయండి అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. "ఈ రేవంత్ రెడ్డి ఒరిజినల్ గా కాంగ్రెస్ మనిషి కాదు, ఒరిజినల్ గా ఆర్ఎస్ఎస్ మనిషి. 1999లో కిషన్ రెడ్డి కార్వాన్ లో పోటీ చేస్తే ఆయనకు ఎన్నికల ఏజెంటుగా రేవంత్ రెడ్డి వ్యవహరించాడు. ఆర్ఎస్ఎస్ ప్రచారక్ గా పనిచేశాడు. అందుకే ఆనాటి నుంచి నేటి వరకు బీజేపీతో తెరచాటు చీకటి అనుబంధం కొనసాగిస్తున్నాడు. ఆ గాడ్సేను గాంధీభవన్ లో కూర్చోబెట్టింది ఆ ఆర్ఎస్ఎస్, బీజేపీ వాళ్లే. మైనారిటీలు ఆలోచించాలి. ఢిల్లీ నుంచి ఒకాయన వస్తాడు... మీరు బీజేపీకి బి టీమ్ అంటాడు. ఇంకొకాయన వస్తాడు... మీరు కాంగ్రెస్ కి బి టీమ్ అంటాడు. ఎవరికో బి టీమ్ అవ్వాల్సిన అవసరం మాకేముంది? ఈ 23 ఏళ్లలో ఎలా తెలంగాణ ప్రజలను నమ్ముకుని ముందుకు వెళ్లామో, ఇకపైనా అలాగే ముందుకు వెళతాం... మేం ఎవరికీ బి టీమ్ కాదు. తెలంగాణ ప్రజల ఎ టీమ్ ఏదైనా ఉందంటే అది బీఆర్ఎస్ పార్టీనే. ఎవరికో తొత్తుగా, ఎవరికో తోక పార్టీగా ఉండాల్సిన ఖర్మ మాకేం లేదు. కేంద్రంలో కూడా మా పాత్ర లేనిదే ప్రభుత్వాలు ఏర్పడని పరిస్థితి తీసుకువస్తాం" అంటూ కేటీఆర్ పేర్కొన్నారు.

# దళిత బంధు పథకంలో దళారులను నమ్మవద్దు

- దళిత బంధు లో పూర్తి పారదర్శకంగా అర్హుల ఎంపిక జరుగుతుంది
- దళిత బంధు పథకం పై కొంతమంది రాజకీయంగా రెచ్చగొడుతున్నారు
- దళిత బంధు పథకం నగదు రూపంలో పంచుకునేది కాదు.. సమిష్టి ఉపాధి పథకం
- దళిత బంధు పథకాన్ని కార్యదర్శులకు దరఖాస్తు చేసుకోవాలి
- గృహ లక్ష్మీ పథకం అన్ని గ్రామాలకు అందిస్తాం
- దళిత బంధు పథకం నిరంతర ప్రక్రియ
- గృహలక్ష్మి పథకానికి తాసిల్దార్ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలి
- దళిత బంధు గృహలక్ష్మి పథకాల్లో అసత్య ప్రచారాలు నమ్మవద్దు
- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



దళిత బంధు పథకంలో దళారులను నమ్మవద్దని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ స్పష్టం చేశారు. శనివారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..... దళిత బంధు పథకం పూర్తిగా అర్హులకు అందజేస్తామని తెలిపారు దళిత బంధు పథకంలో కొందరు రాజకీయంగా రెచ్చగొడుతున్నారని దళిత బంధు పథకం నిరంతర ప్రక్రియ అని ఎలక్షన్ కోడ్ తో సంబంధం ఉండదని చెప్పారు. దళితుల మధ్య విభేదాలు సృష్టించడానికి కొన్ని రాజకీయ పార్టీలు పనిగట్టుకుని విభేదాలు సృష్టిస్తున్న ఆయన విమర్శించారు. నియోజకవర్గానికి దళిత బంధు పథకం 1100 మందికి మంజూరు కి అవకాశం ఉందని మరో 200 మందికి ముఖ్యమంత్రి కేసీఆర్ అనుమతితో మంజూరయ్యే విధంగా కృషి చేస్తానన్నారు దళిత బంధు పథకం డబ్బులు పంచుకునే పథకం కాదని ఆయా గ్రామాల్లో యూనిట్లను మాదిరిగా ఏర్పడి ఉపాధి అవకాశాలు కల్పించుకుని లబ్ది పొందే పథకం అన్నారు దళిత బంధువు పథకం మంజూరుకు ఆయా గ్రామాల్లో గ్రామ కార్యదర్శులకు లేదా మండల పరిషత్ కార్యాలయాల్లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు గృహలక్ష్మి పథకం నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు మంజూరు చేస్తామన్నారు నియోజకవర్గ వ్యాప్తంగా 6000 మందికి అవసరమైతే మరి కొంతమందికి పథకం వర్తింప చేస్తామన్నారు. గృహలక్ష్మి పథకం ఆయా మండలాల తాసిల్దారులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పథకాల మంజూరులో ఎటువంటి రాజకీయ లబ్ధి కానీ పక్షపాత వైఖరులు కానీ లేవని, అధికారులు దరఖాస్తుదారుల అర్హతలను బట్టి పారదర్శకంగా ఎంపిక చేస్తారని తెలిపారు.

# కేసీఆర్‌ది డబుల్ గేమ్

- మొదటి పేజి తరువాయి

హెలికాప్టర్ లో మంత్రి కేటీఆర్ తిరగడానికి ఎలా అనుమతి ఇచ్చారని ప్రశ్నించారు. ఈ విషయంపై ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు చేస్తామన్నారు. 2004లో పొత్తు ఉన్నప్పటికీ తనపై బీఆర్ఎస్? (అప్పటి టీఆర్ఎస్) పోటీ చేసిందన్నారు. కామారెడ్డి సభలో మంత్రి కేటీఆర్ చెప్పినవన్నీ అబద్ధాలే అన్నారు. కేసీఆర్ ది డబుల్ గేమ్ అని చెప్పారు. కాంగ్రెస్ హయాంలోనే విద్యుత్ ప్రాజెక్టులు వచ్చాయన్నారు షబ్బీర్ అలీ. కేసీఆర్ కుటుంబంలో అందరిపై కేసులు ఉన్నాయన్నారు.

అవినీతికి మారుపేరు కల్వకుంట్ల కుటుంబం అని ఆరోపించారు. తనపై ఒక్క పీటీ కేసు కూడా లేదన్నారు. పోలీసులపై దాడి చేసేవారిపై కేసులు నమోదు చేయాలన్నారు. కామారెడ్డి ప్రజలు కేసీఆర్ కు పెద్ద సినిమా చూపిస్తారని చెప్పారు. రాబోయే అసెంబ్లీ ఎలక్షన్స్ లో కేసీఆర్ ను ఓడించి ఇంటికి పంపిస్తామన్నారు.

## గాజాపై యుద్ధాన్ని ప్రకటించిన ఇజ్రాయెల్

తమ దేశంపై రాకెట్లను ప్రయోగించిన పాలస్తీనాపై ఇజ్రాయెల్ యుద్ధాన్ని ప్రకటించింది. ఈ ఉదయం 6.30 గంటల సమయంలో గాజా స్ట్రిప్ నుంచి భారీ ఎత్తున రాకెట్లు ఇజ్రాయెల్ పైకి దూసుకొచ్చాయి. వెంటనే అప్రమత్తమైన ఇజ్రాయెల్ సైన్యం గంటకు పైగా సైరన్లతో ప్రజలను అప్రమత్తం చేసింది. బాంబు షెల్టర్ల సమీపంలోనే ప్రజలు ఉండాలని హెచ్చరించింది. మరోవైపు పెద్ద సంఖ్యలో హమాస్ మిలిటెంట్లు గాజా స్ట్రిప్ నుంచి ఇజ్రాయెల్ భూభాగంలోకి చొరబడినట్టు ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. మరోపక్క, ఇజ్రాయెల్ పై సైనిక చర్యను ప్రారంభిస్తున్నామని హమాస్ మిలిటరీ గ్రూపు ప్రకటించింది. ఈ ఉదయం 5 వేలకు పైగా రాకెట్లను ఇజ్రాయెల్ పైకి ప్రయోగించినట్టు తెలిపింది. ఆపరేషన్ అక్సా ఫ్లడ్ పేరుతో ఈ సైనిక చర్యను చేపట్టినట్టు వెల్లడించింది. ఇంకోవైపు హమాస్ రాకెట్ల దాడిలో ఒకరు ప్రాణాలు కోల్పోగా... పలువురు గాయపడ్డారు. ఈ నేపథ్యంలో గాజా స్ట్రిప్ పై ఇజ్రాయెల్ యుద్ధాన్ని ప్రకటించింది. రాకెట్ దాడుల నేపథ్యంలో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కార్యాలయం నుంచి పాలస్తీనాకు తీవ్ర హెచ్చరికలు జారీ అయ్యాయి. ఈ దాడులకు హమాస్ భారీ మూల్యం చెల్లించాల్సి ఉంటుందని వార్నింగ్ ఇచ్చింది.

## ఇజ్రాయెల్ లో ఉగ్రదాడులు తీవ్ర దిగ్భ్రాంతి కలిగించాయి

- మొదటి పేజి తరువాయి

కేవలం 20 నిమిషాల్లో హమాస్ గ్రూపు 5 వేల రాకెట్లు ప్రయోగించినట్టు తెలుస్తోంది. అటు, ఇజ్రాయెల్ లోకి హమాస్ ఉగ్రవాదులు భారీగా చొరబడినట్టు భద్రతా బలగాలు వెల్లడించాయి. పౌరులు ఇళ్లలోనే ఉండాలని, బయటికి రావొద్దని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ (ఐడీఎఫ్) హెచ్చరికలు జారీ చేసింది. కాగా, ఇజ్రాయెల్ దక్షిణ భాగంలోని సీడెరట్ నగరంలో హమాస్ మిలిటెంట్లు కాల్పులు జరపగా, భారీగా ప్రాణనష్టం జరిగినట్టు వార్తలు వస్తున్నాయి. హమాస్ దాడుల నేపథ్యంలో

ఇజ్రాయెల్ భీకరస్థాయిలో ప్రతీకార దాడులకు దిగింది. ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు పాలస్తీనాలోని ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని బాంబుల వర్షం కురిపించాయి. ఇజ్రాయెల్ ఇవాళ్టి దాడులను అత్యంత తీవ్రంగా పరిగణిస్తున్న నేపథ్యంలో, మధ్యప్రాచ్యంపై యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయి. ఇక, హమాస్ రాకెట్ దాడులతో పెద్ద తప్పు చేసిందని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి యోయావ్ గలాంట్ అన్నారు. ఈ యుద్ధంలో ఇజ్రాయెల్ తప్పక విజయం సాధిస్తుందని తెలిపారు.

## జాకీలు పెట్టినా బీజేపీ లేవదు..కాంగ్రెస్ గెలవదు

- మొదటి పేజి తరువాయి

అన్నారు. BRS ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. రైతులకు 3 గంటల కరెంట్ చాలని కాంగ్రెస్ పార్టీ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులపై కాంగ్రెస్ పార్టీకి ప్రేమ లేదన్నారు. త్వరలోనే బిడెకన్నే గ్రామాన్ని దత్తత తీసుకుంటానని చెప్పారు. తప్పిపోయో లేదంటే పొరపాటున కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేస్తే కైలాసంలో పెద్దపాము మింగినట్టే ఉంటుందని అన్నారు. కన్నతల్లికి అన్నం పెట్టలేనోడు పినతల్లికి బంగారు గాజులు చేయిస్తా అన్నాడట అంటూ కామెంట్స్ చేశారు. సోషల్ మీడియాలో కాంగ్రెస్ ఫేక్ సర్వేలు పెడుతోందని ఆరోపించారు. జాకీలు పెట్టినా తెలంగాణలో బీజేపీ లేవదు.. కాంగ్రెస్ గెలవదు అన్నారు. కేసీఆర్ దెబ్బకు బీజేపీ డక్ ఔట్..కాంగ్రెస్ రన్ ఔట్..కేసీఆర్ సెంచరీ ఖాయం అని చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి 30 స్థానాల్లో అభ్యర్థులే లేరని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష హోదా వచ్చుడే ఎక్కువ అని కామెంట్స్ చేశారు. గత ఎన్నికల్లో 88 సీట్లు గెలిచామని, ఈ సారి 100 సీట్లు గెలిచి సెంచరీ కొడుతామన్నారు.

## నేను మళ్లీ ముఖ్యమంత్రిని అవుతానా?

నేను మళ్లీ ముఖ్యమంత్రిని అవుతానా? అంటూ మధ్యప్రదేశ్ సీఎం, బీజేపీ నేత శివరాజ్ సింగ్ చౌహాన్ ఓ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రశ్నించారు. మీరు మరోసారి సీఎం అవడం ఖాయమని సభకు హాజరైనవారు ముక్తకంఠంతో నినదించారు. ఈ ఏడాది చివరలో మధ్యప్రదేశ్ అసెంబ్లీకి ఎన్నికలు ఉన్నాయి. అక్కడ రాజకీయ పార్టీలు జోరుగా ప్రచారం చేస్తున్నాయి. ప్రచారంలో భాగంగా సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్ దిండోరిలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ క్రమంలో తాను అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పాలని ప్రజలను ఉద్దేశించి అన్నారు. తాను మంచి ప్రభుత్వాన్ని నడుపుతున్నానా, లేదా? ఈ ప్రభుత్వమే మళ్లీ గెలుస్తుందా? లేదా? నేను మరోసారి ముఖ్యమంత్రిని అవుతానా? అని ప్రశ్నించారు. అలాగే, కేంద్ర, రాష్ట్రాలలో బీజేపీనే విజయం సాధించాలని భావిస్తున్నారా? ప్రధాని నరేంద్ర మోదీ పాలన కొనసాగాలని కోరుకుంటున్నారా? అని ప్రశ్నలు సంధించారు. ఆయన ప్రశ్నలకు ప్రజలు సానుకూలంగా స్పందించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... తాము పోటీ చేసేందుకు ప్రజల అనుమతి తీసుకుంటామని చెప్పారు. అంతకుముందు కొన్ని సమావేశాల్లో ఆయన భావోద్వేగానికి గురయ్యారు. ఇటీవల తన సొంత నియోజకవర్గం బుధ్నిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని, నన్ను మళ్లీ పోటీ చేయమంటారా? అని ప్రశ్నించారు.

## తొగర్రాయి సబ్ స్టేషన్ లో నూతన పవర్ ట్రాన్స్ఫార్మర్ను ప్రారంభించిన ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్...



కోదాడ మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలో 33/11కే. వి సబ్ స్టేషన్ లో లో వోల్టేజ్ సమస్యను తీర్చేందుకు కోటి 20 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటుచేసిన (8 ఎం.వి.ఏ) ట్రాన్స్ఫార్మర్ ను కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేనివిధంగా తెలంగాణలో అన్ని రంగాల వినియోగదారులకు 24 గంటలు నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి. ఈ. వెంకట కృష్ణయ్య, ఏ డి ఈ వెంకన్న, రూరల్ ఏఈ శ్రీనివాస్ రావు,సర్పంచులు దొంగల లక్ష్మీనారాయణ, శెట్టి సురేష్, ఎంపిటిసి శంకరశెట్టి కోటేశ్వ రరావు, లైవ్ ఇన్స్ స్పెక్టర్ బాలకృష్ణ, ఫోర్ మెన్ వీరభద్ర రావు,విద్యుత్ సిబ్బంది నరసిం హారావు, కిరణ్, రమణారెడ్డి తొగర్రాయి గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు.

# పోరాటాలతోనే ఎరుకల సమస్యల పరిష్కారం

- వై హెచ్ పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిలు



**శుభ తెలంగాణ :**అనాదిగా అణచివేతకు గురవుతున్న ఎరుకల సామాజిక వర్గ సమస్యల పరిష్కారానికి పోరాటాలే వైహెచ్ పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరాయ సాయిలు అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలో ఎరుకల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా దేవరాయ సాయిలు మాట్లాడుతూ...

తరాలుగా దోపిడీ, అణిచివేతకు ఎరుకల కులస్తులు గురవుతున్నారని, స్వాతంత్రం వచ్చి 77 ఏళ్లయినా ఎరుకల బతుకులు నేటికీ మారలేదన్నారు.

పాలకుల నిర్లక్ష్యం వల్ల ఎరుకలలో నిరక్షరాస్యత రేటు ఎక్కువగా ఉందన్నారు. వారిని విద్య వైపు ప్రోత్సహించడంలో ప్రభుత్వాల కృషి నామ మాత్రమేనన్నారు.

ఎరుకలు ప్రభుత్వ సహకారం లేక పోవడంతో,కులవృత్తులు, పందులను పెంచుకుంటూ, కూలీ పనులు, తదితర పనులు చేసుకుంటూ దుర్భర జీవితాన్ని గడుపుతున్నారన్నారు. గిరజనులను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారే తప్ప వారి సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వాపోయారు. ఎస్సి,ఎస్టీ కేసులను రాజకీయ నాయకులు అస్త్రంగా వాడుకుంటున్నారని ఆరోపించారు. ఎరుకల సమస్యల పరిష్కారానికై ఉద్యమిస్తామన్నారు.

పందుల పెంపకంతో జీవన ఉపాధి పొందే ఎరుకలు ప్రభుత్వాల చర్యలతో వృత్తిని కోల్పోయి ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 7 లక్షల మంది ఆదివాసి, ఎరుకల సామాజిక వర్గ జనాభా ఉందని, జనాభా దామాషా ప్రకారం ఎమ్మెల్యే, ఎంపీ సీట్లు కేటాయించడం లేదని తెలిపారు.ఆర్థికంగా సామాజికంగా వెనుకబాటుతనాన్ని అనుభవిస్తున్న ఎరుకల మహిళలకు ప్రత్యేక పథకాలు అమలుచేసి ఆదుకోవాలని కోరారు.

నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో నాంచారమ్మ గుడి నిర్మించాలని, తొర్రూరు, పాలకుర్తిలో ఏకలవ్య కమ్యూనిటీ భవనాలు నిర్మించాలని, భూమిలేని ఎరుకలకు గిరిజన బందు ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గం కన్వీనర్ నడిగడ్డ శ్రీనివాస్, కొడకండ్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్ కూతాటి నరసింహ, నాయకులు దేవసాని సురేష్, ఉండాటి సతీష్, అంగిడి సోమ నరసయ్య, నడిగడ్డ సంపత్, సదానందం, నడిగడ్డ వీరసోములు, దేవర అశోక్, దేవరాయ వెంకన్న, రాయపురం ఉప్పలయ్య, బెల్లంకొండ యాదగిరి, రాయపురం ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి అధికారంలోకి రావడం ఖాయం

- బిజెపి రాష్ట్ర కమిటీ సభ్యుడు లేగా రామ్మోహన్ రెడ్డి



**శుభ తెలంగాణ :**రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని బిజెపి రాష్ట్ర కమిటీ సభ్యులు లేగా రామ్మోహన్ రెడ్డి తెలిపారు. బిజెపి రూరల్ మండల అధ్యక్షుడు బొచ్చు సురేష్ ఆధ్వర్యంలోదమండలంలోని మాటేడు గ్రామానికి చెందిన ఆయా పార్టీలకు చెందిన 20 మంది నాయకులు బిజెపిలో చేరారు.

శనివారం మాటేడులో పార్టీలో చేరిన వారికి పార్టీ రాష్ట్ర నాయకులు రామ్మోహన్ రెడ్డి, పెదగాని సోమయ్యలు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

పార్టీలో చేరిన వారిలో దీకొండ కార్తీక్, దీకొండ నరేష్, లింగాల మురళి, వల్లపు అనిల్ , దీకొండ కళ్యాణ్, నాగరబోయిన సతీష్, వల్లపు సతీష్, కనుకుంట్ల అనిల్, ముఖేష్, లింగాల గణేష్, చర్లపల్లి శివ, దిలీప్ కుమార్, పల్లె సంజయ్, దీపక్ తరుణ్ లు ఉన్నారు.

రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.... బిజెపిని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ పాలనపై యువత, నిరుద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకంగా ఉన్నారని గుర్తు చేశారు.

ప్రధాని మోడీ అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పాలకుర్తి నియోజకవర్గం లో పార్టీని పటిష్టపరిచి బిజెపి జెండాను ఎగరవేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి బొల్లం సాయి, పులుగుజ్జ సాయి, కడెం యాకయ్య, విష్ణువర్ధన్ చారి, అశోక్ చారి పాల్గొన్నారు.

# రేపు 9న తొర్రూరులో కెటిఆర్ సభకు భారీ ఏర్పాట్లు

- 12వేల మందితో తొర్రూరులో భారీగా బైకు ర్యాలీ
- తొర్రూరులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- కొడకండ్లలో మినీ టెక్స్ టైల్ పార్క్ కు శంకుస్థాపన
- పాలకుర్తిలో 50 పడకల వైద్యశాలకు శంకుస్థాపన
- అనంతరం తొర్రూరులో భారీ బహిరంగ సభ
- ఖమ్మం హై వే రోడ్డు పక్కన, పాలకేంద్రం సమీప స్థలాన్ని కలెక్టర్ శశాంక్ తో కలిసి పరిశీలించిన మంత్రి
- తొర్రూరు, పెద్ద వంగర, రాయపర్తి మండలాల పార్టీ ముఖ్య నేతలతో ఎర్రబెల్లి దయాకర్ రావు సమావేశాలు



**శుభ తెలంగాణ :**రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, చేనేత, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి, బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఈ నెల 9వ తేదీన పాలకుర్తి నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఆయన రాక సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నారు. తొర్రూరులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, కొడకండ్లలో మినీ టెక్స్ టైల్ పార్క్ కు శంకుస్థాపన, పాలకుర్తిలో 17 కోట్ల 50 లక్షల వ్యయంతో నిర్మించనున్న 50 పడకల వైద్యశాలకు శంకుస్థాపనలు కెటిఆర్ చేతుల మీదుగా జరగనున్నాయి. ఇదే సందర్భంగా తొర్రూరులో 20వేల మందితో భారీగా బహిరంగ సభ నిర్వహించనున్నారు. అంతకు ముందు 12వేల మందితో తొర్రూరులో భారీగా బైకు ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించారు. ఈ మేరకు శనివారం మంత్రి, తొర్రూరులో గల ఖమ్మం హై వే రోడ్డు పక్కన, పాలకేంద్రం సమీప స్థలాన్ని కలెక్టర్ శశాంక్ తో పరిశీలించారు. అలాగే తొర్రూరు, పెద్ద వంగర, రాయపర్తి మండలాల్లో ముఖ్య నేతలు, పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో మంత్రి సమీక్ష సమావేశాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ, 9వ తేదీన మంత్రి కెటిఆర్ రావడానికి అంగీకరించారు. వారి చేతుల మీదుగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరగనున్నాయి. ఆయా కార్యక్రమాల తర్వాత బైకు ర్యాలీ, బహిరంగ సభలు ఉంటాయి. నియోజకవర్గ వ్యాప్తంగా భారీగా ప్రజలు తరలి రావడానికి సిద్ధంగా ఉన్నారు. కానీ, కేవలం 20వేల మందితోనే సభ నిర్వహించాలని నిర్ణయించాం. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లన్నీ ఘనంగా జరుగుతున్నాయి. పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని మంత్రి పిలుపునిచ్చారు. అయితే, పాలకుర్తి నియోజకవర్గ ప్రజల చిరకాల వాంఛలైన ముఖ్య కార్యక్రమాలకు కెటిఆర్ చేతుల మీదుగా శంకుస్థాపనలు జరుగుతున్నాయి. ఇది ఈ ప్రాంత ప్రజలు చేసుకున్న అదృష్టం అని అన్నారు. ఆయా సమీక్ష సమావేశాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్టు అక్రమం



- టిడిపి సాంస్కృతిక విభాగం రాష్ట్ర నాయకులు ఎస్కే రాజు
- తొర్రూరు చేరుకున్న టిడిపి నేతల సైకిల్ యాత్ర

**శుభ తెలంగాణ :**మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టు అక్రమమని టిడిపి సాంస్కృతిక విభాగం రాష్ట్ర నాయకులు ఎస్కే రాజు అన్నారు.మాజీ సీఎం చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రాజమండ్రి వరకు చేపట్టిన పార్టీ నాయకుల సైకిల్ యాత్ర శనివారం డివిజన్ కేంద్రానికి చేరుకుంది.

డివిజన్ కేంద్రంలో టిడిపి నేతల సైకిల్ యాత్రకు పార్టీ మండల అధ్యక్షుడు భోగ భాస్కర్ స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా ఎస్కే రాజు మాట్లాడుతూ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చిన చంద్రబాబును అరెస్టు చేయడం దారుణమని, తెలుగు ప్రజల ఆగ్రహాన్ని జగన్ కు తెలిపేందుకు రాజమండ్రి వరకు సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టి రిమాండ్‌కు తరలించి జగన్ పైశాచికానందం పొందుతున్నాడని, సీఐడీ తన విచారణ సమయంలో ఒక్క శిక్షణ కేంద్రాన్నీ సందర్శించలేదని, ఎక్కడా తనిఖీలు చేయలేదని శిక్షణ పొందిన లక్షలాది విద్యార్థులెవరినీ శిక్షణ గురించి ప్రశ్నించలేదని, అయినా అక్రమాలు జరిగాయని తేల్చటం సరికాదన్నారు. జగన్‌రెడ్డి ప్రోద్బలంతోనే సీఐడీ వ్యవహరిస్తోందని తేటతెల్లమైందన్నారు. తెలంగాణ లో బడుగు బలహీన వర్గాలను అభివృద్ధి చేసిన చంద్రబాబుకు మద్దతుగా నిలిచేందుకు తెలంగాణ తెలుగుదేశం నాయకులు వినూత్న రీతిలో నిరసన తెలుపుతున్నారన్నారు. సైకిల్ యాత్రలో పెద్ద వంగర మండల అధ్యక్షుడు బైన బిక్షపతి నాయకులు కడకంచి నవీన్ కుమార్, సోరపాక జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హాల్ నిర్మాణం పనులకు మరియు ఈద్గా ప్రహరి గోడ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ



**శుభ తెలంగాణ :**కొండాపూర్ డివిజన్ పరిధిలోని సిద్దిక్ నగర్, ప్రేమ్ నగర్ కాలనీలలో రూ. 75 లక్షల రూపాయల అంచనావ్యయం తో ఎమ్మెల్యే సిడిపి ఫండ్స్ మరియు ((ఎస్ డి ఫండ్స్) ప్రత్యేక నిధులతో నూతనంగా చేపట్టబోయే కమ్యూనిటీ హాల్ నిర్మాణం పనులకు మరియు ఈద్గా ప్రహరి గోడ నిర్మాణం పనులకు కార్పొరేటర్ హమీద్ పటేల్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని శంఖుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ .

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గాంధీ మాట్లాడుతూ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కమ్యూనిటీ హాల్ల నిర్మాణం కొరకు ఎమ్మెల్యే సిడిపి మరియు (ఎస్ డి ఫండ్స్(ప్రత్యేక నిధులు) రూ. 75 లక్షల రూపాయలను ఎమ్మెల్యే సిడిపి మరియు (ఎస్ డి ఫండ్స్ - ప్రత్యేక నిధుల ) నుండి 75 లక్షల రూపాయలు మంజూరి చేయడం జరిగినది అని , కమ్యూనిటీ హాల్ల ను త్వరితగతిన నిర్మాణ పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, సమావేశాలు, సభలు, చిన్న చిన్న ఫంక్షన్ లు , జన్మదిన వేడుకలు నిర్వహించుకునేందుకు వీలుగా భవనంలను నిర్మించేందుకు సంతోషంగా ఉందన్నారు. మరియు ఈద్గా ప్రహరి గోడ నిర్మాణం పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని, కాలనీల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తానని ,మరిన్ని నిధులు కేటాయించడానికి సిద్ధం అని ,ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి వచ్చిన పరిష్కరిస్తానని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు. అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు .కొండాపూర్ డివిజన్ మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శాయ షెక్తుల కృషి చేస్తానని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు. ఈ సందర్బంగా కాలనీల సభ్యులు మాట్లాడుతూ మేము అడిగిన వెంటనే కమ్యూనిటీ హాల్ల కు నిధులు కేటాయించి సహాకరించిన ఎమ్మెల్యే గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని ,అదేవిధంగా ఎమ్మెల్యే గాంధీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు .

**శంకుస్థాపన చేసిన కార్యక్రమాల వివరాలు**

1. సిద్దిక్ నగర్ కాలనీ లో రూ.50 లక్షల రూపాయల అంచనావ్యయం తో చేపట్టనున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణం పనులకు
2. ప్రేమ్ నగర్ లో రూ.25 లక్షల రూపాయల అంచనావ్యయం తో చేపట్టనున్న ఈద్గా ప్రహరీ గోడ నిర్మాణం పనులకు

పైన పేర్కొన్న పనులకు శంకుస్థాపన చేయడం జరిగినది అని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ఉద్యమకారులు,బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, అభిమానులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హైదరాబాద్ లో త్యాగరాయ గానసభ లో " తిండి శతకము " పుస్తకావిష్కరణ



**శుభ తెలంగాణ :**కల్యాణి కల్చరల్ అసోసియేషన్ ప్రముఖ కవి, రచయిత, గజల్ కవి, గాయకుడు,నటులు శ్రీ నోరి రఘురామమూర్తి రచించిన " తిండి శతకము " పుస్తకావిష్కరణ త్యాగరాయ గానసభ హైదరాబాద్ లో నిర్వహించటం జరిగింది. ముందుగా సినీ సంగీత విభావరి నిర్వహించి శ్రీ నోరి రఘురామ మూర్తి కుటుంబ సభ్యులు మరియు శ్రీ రవీంద్రబాబు అరవా చక్కగా పాడి ఆహుతులను అలరించారు. తరువాత ఆహారము - ఆరోగ్యం గురించి కవి సమ్మేళనం నిర్వహించగా కవులు రవీంద్రబాబు అరవా, జె.వి.కుమార్, ప్రవీణ్, సత్యవీణ మొండ్రేటి,పోలయ్య,సుజాత మొదలగు కవులు కవితలను చదివి అలరించారు. తరువాత కవులందరిని ముఖ్య అతిధులు, విశిష్ట అతిధులు సత్కరించారు.

ముఖ్య అతిథి శ్రీ కసిరెడ్డి వెంకటరెడ్డి, గ్రంథ స్వీకర్త నల్ల కరుణాకర్ రెడ్డి , విశిష్ట అతిధులు డాక్టర్ శ్రీ వి. డి. రాజగోపాల్, శ్రీ కృష్ణారెడ్డి, శ్రీ గంటా మోహన్ రెడ్డి,ప్రత్యేక అతిథి శ్రీమాన్ గోపాల్ ఆచార్య, శ్రీమతి డాక్టర్ రాధాకుసుమ పాల్గొని ప్రసంగించారు . ఆ తరువాత ముఖ్య అతిధులను, విశిష్ట అతిధులను నోరి రఘురామ మూర్తి దంపతులు చక్కగా సత్కరించారు.

# 27 వరోజు సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు



**శుభ తెలంగాణ :**శేరిలింగంపల్లి అభివృద్ధి, ప్రజల ఆరోగ్యం, యువత భవిష్యత్తు, మహిళా సాధికారత కోసం కృషి చేస్తాం ట్రస్ట్ సెక్రటరీ రవికుమార్ యాదవ్ ఎంఏ నగర్, స్టాలిన్ నగర్ కాలనీ వాసుల కోసం ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని ప్రారంభించి 600 మందికి కంటి అద్దాలను పంపిణీ చేసిన సందయ్య మెమోరియల్ ట్రస్ట్ సెక్రటరీ రవికుమార్ యాదవ్ శేరిలింగంపల్లి నియోజకవర్గం లో నివసిస్తున్న బస్తీ వాసుల ఆరోగ్యం, అభివృద్ధి, ఉద్యోగ, మౌలిక సదుపాయాల కోసం నిరంతరం కృషి చేస్తూ సుదీర్ఘంగా సేవలందిస్తూ లావా పేక్ష లేకుండా నిస్వార్థంతో ప్రజాసేవ చేస్తున్నాము నేటి రాజకీయ నాయకులు కుటిల రాజకీయాలు చేస్తూ ఇచ్చిన హామీలను మరిచి ఓటర్లను మభ్యపెడుతూ రాజకీయ పబ్బం కడుపుతున్న నాయకుల భారతం పడతామని రేపు రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి ఆశీర్వదించాలని రవి కుమార్ యాదవ్ కోరారు

ఈ కార్యక్రమంలో రాఘవేంద్రరావు, మాణిక్ రావు, మన్యం, గౌతమ్, రవికాంత్, గణేష్ ముదిరాజ్, లక్ష్మణ్ ముదిరాజ్ ,వినోద్, ముఖేష్ గౌడ్, యాదగిరి, చరణ్, విజయేందర్, కృష్ణారెడ్డి, మొదలగు వారు పాల్గొన్నారు.

# రాయపోల్లో నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవం..

**ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి..**

**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ :**ఇబ్రహీంపట్నం నియోజకవర్గం రాయపోల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రతిష్టాత్మకంగా నూతన గ్రామపంచాయతీ భవనములు నిధులు కేటాయించి నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు గంగిరెడ్డి బలవంత రెడ్డి, ఉప సర్పంచ్ అచ్చన బాలరాజ్, ఎంపిటిసి - 2 గంగిరెడ్డి జ్యోతి భాస్కర్ రెడ్డి, ఎంపిటిసి - 1 అచ్చన శ్రీశైలం, వార్డు సభ్యులు రాసూరి ఐలయ్య, దోర్నాల రాము, అచ్చన పద్మ, డొంకని సుజాత, ఇందిరా, యాదమ్మ, శేఖర్,సార్ల అగమ్మ, ఎడమ సురేందర్ రెడ్డి, దోర్నాల రాధిక, చెరుకు స్వప్న, మొలుగు ముత్తమ్మ, పోరెడ్డి రామకృష్ణారెడ్డి, కోఆప్షన్ సభ్యులు డొంకని యాదయ్య, బుయ్య సుధాకర్ గౌడ్, రేణుక, గ్రామ కార్యదర్శి రావుల వెంకటేష్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు, బంటి యూత్ ఫోర్స్ తదితరులు పాల్గొన్నారు.



# పత్తి రైతులకు ఎటువంటి నష్టం వాటిల్లకండా పటిష్ట చర్యలు తీసుకోవాలి- జిల్లా కలెక్టర్ హరీష్



**శుభ తెలంగాణ :** జిల్లాలో పత్తిని సాగుచేసే రైతులకు ఎటువంటి నష్టం వాటిల్లకుండ పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హరీష్ అధికారులకు సూచించారు.

శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి కాటన్ ప్రోక్యూర్ మెంట్ పై జిన్నింగ్ మిల్లర్లు, బ్రాంచ్ మేనేజర్ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, మహబూబ్ నగర్, మార్కెట్ కమిటి సెక్రటరీలు, ట్రాన్స్ కో అధికారులు, లీగల్ మెట్రాలజి అధికారులతో జిల్లా కలెక్టర్ హరీష్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కాటన్ కొనుగొలు వలన రైతులకు ఎటు వంటి నష్టం వాటిల్లకుండా మార్కెటింగ్ సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పత్తిని పండించే రైతులు ఆదార్ అథెంటికేషన్ మరియు ఆదార్ బ్యాంకు లింకేజి చేసుకునేలా చూడాలని అన్నారు. చిన్నరైతులకు ఎటువంటి నష్టం వాటిల్లకుండ పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు వారికి కేటాయించిన మిల్లులకే పత్తిని పంపించాలని, ఏమైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరిచడానికి అధికారులు సిద్దంగా ఉండాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు సౌకర్యాలు కల్పించాలని,
పత్తి మిల్లుల్లో పనిముట్ల పనితీరును సదుపాయాలను తనిఖీ చేయవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు.

2023–24 సంవత్సరమునకు జిల్లాలో సాగు చేయబడిన పత్తి దిగుబడులను అంచనా వేసి కనీస మద్దతు ధర రూ.7,020/–గా నిర్ణయించబడినదని తెలిపారు. జిల్లాలో 15 సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగినదని కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కలెక్టర్ అధికారులనుసూచించారు. పత్తిని కొనుగోలు కేంద్రాలకు తరలింపు విషయం లో రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారికి సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డి, మార్కెటింగ్ అధికారి ఛాయా దేవి, వ్యవసాయ అధికారి గీత రెడ్డి, బ్రాంచ్ మేనేజర్ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, మహబూబ్ నగర్, జిన్నింగ్ మిల్లర్లు, మార్కెట్ కమిటి సెక్రటరీలు, అగ్నిమాపక అధికారి, ట్రాన్స్ కో
అధికారులు, లీగల్ మెట్రాలజి అధికారులు, మిల్లర్ల అసోసియోషన్ సభ్యులు, పాల్గోన్నారు.
జిల్లా పౌర సంబంధాల అధికారి రంగారెడ్డి జిల్లా చే జారీ చేయనైనది.

# వడ్డీ కాసుల వాడుగా భక్తులకు దర్శనం

ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి



**శుభ తెలంగాణ :** మల్కాజిగిరి కలియుగ వైకుంఠంగా పేరుగాంచిన ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామివారి దేవాలయంలో నేటి శనివారం వడ్డీకాసుల వాడికి కాసుల అలంకరణ, ఒక్క రూపాయి నాణేలతో అద్భుతంగా అలంకరించిన ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వేంకటరమణాచార్యులు.
ఈ మేరకు ప్రధాన అర్చకులు ముడుంబై వేంకటరమణాచార్యులు మాట్లాడుతూ కలియుగంలో మనుషులు చేస్తున్న పాపాలను హరింప చేయడానికి శ్రీమహావిష్ణువు తిరుమల కొండలలోని సప్తగిరులపై కలియుగ శ్రీనివాసుడిగా పాదాముమోపి శ్రీ మహాలక్ష్మి రూపమైన పద్మావతి అమ్మవారిని వివాహమాడు కొరకై కుబేరుని వద్ద కాసులను అప్పుగా తీసుకుంటారు. శ్రీవారు అప్పటినుండి తీసుకున్న అప్పుకు వడ్డీ కడుతూ వస్తూ ఉన్నారు కనుకనే వడ్డీ కాసుల వాడని స్వామివారికి పేరు వచ్చింది. నేడు మన దేవాలయంలో వడ్డీ కాసులవాడు గా భక్తులకు దర్శనమిస్తున్నారని తెలిపారు. అనంతరం ఆలయ కార్యనిర్వహణ అధికారి ఏ బి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ వడ్డీ కాసులవాడి అలంకరణలు స్వామివారికి దర్శించుకోవడానికి ఉదయం నుండే పెద్ద ఎత్తున భక్తులు దేవాలయానికి తరలివస్తున్నారు. వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగు ఏర్పాట్లు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు తులసి వేంకటరమణాచార్యులు, క్లర్క్ సంద్ర సుధాకర్, శ్రీవారి సేవ భక్త బృందం, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## 21 వార్డులో పలు కాలనీలలో అభివృద్ధి పనులు శంకుస్థాపనలు..

చైర్పర్సన్ మల్రెడ్డి అనురాధ రాంరెడ్డి, స్థానిక కౌన్సిలర్ కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్..



**శుభ తెలంగాణ :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డులోని శ్రీరామ్ నగర్ పేస్ –2 లక్ష్మి నగర్ కాలనీ, సూర్య సాయి నగర్ కాలనీలో సుమారుగా 80 లక్షల వ్యయంతో కూడిన సిసి రోడ్లకు తుర్కయంజాల్ మున్సిపల్ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డి, స్థానిక 21వ వార్డు కౌన్సిలర్ కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రచార కమిటీ సభ్యులు కొత్తకుర్మ శివకుమార్, 11వ వార్డు అధ్యక్షులు గుండా నరసింహ, కాలనీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, నాయకులు భాస్కర్ రావు, అశోక్ గౌడ్, ఇందూరి చెన్నయ్య, గిరి, వస్పరి రమేష్, మధునూరి కుమార్, వివిధ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు మండల కేంద్రంలో ఎమ్మెల్యే విస్తృత పర్యటన.





- పది కోట్ల నిధులతో బీటీ రోడ్లకు శంకుస్థాపన.
- తెలంగాణ నినాదాలతో మారుమొగిన గుండెంగా, రామ్ సింగ్ తండాలు.

**శుభ తెలంగాణ :** మండల కేంద్రంలోని పలు గ్రామాలు, తండాలలో ఎమ్మెల్యే శంకర్ నాయక్ బీటి రోడ్లకు శంకుస్థాపన చేశారు. గూడూరు మండలంలోని మర్రి మిట్ట, కొబల్ తండా, కారం పొడి తండా, పొనుగోడు, గుండెంగా, గాజుల గట్టు,రామ్ సింగ్ తండాలలో బీటీ రోడ్ల, బతుకమ్మ చీరలు, ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఎమ్మెల్యే శంకర్ నాయక్ అన్ని గ్రామాలలో తిరుగుతూ గుండెంగా రామ్ సింగ్ తండాలో బైక్ పై తెలంగాణ నినాదాలతో ఒక్కసారిగా ఎన్నికల వాతావరణం లాగా మారిపోయింది. తండా ప్రజలందరూ ఎమ్మెల్యే శంకర్ నాయక్ అంగరంగ వైభవంగా స్వాగతం పలుకుతూ తండాలలో ప్రజలందరూ జై శంకర్ అన్న, జై తెలంగాణ నినాదాలతో సంబరాలు జరుపుకున్నారు. రామ్ సింగ్ తండా సర్పంచ్ మంగీలాల్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ తండాలలో నెలకొన్న సమస్యలను వివరించారు సమస్యలను వెంటనే పరిష్కరిస్తారని మంగీలాలకు హామీ ఇవ్వడం జరిగింది. రైతు వేదికలు నిర్వహించిన టిఆర్ఎస్ పార్టీ బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని రాబోయే కాలంలో మళ్ళీ కెసిఆర్ ఏ ముఖ్యమంత్రి కావాలని శంకర్ నాయక్ అన్నారు కార్యక్రమంలో మండల అధ్యక్షులు జిల్లా కో ఆప్షన్ ఎండి ఖాసీం, వేం వెంకట కృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్ ముక్క లక్ష్మణరావు వైస్ ఎంపీపీ ఆరె వీరన్న, తదితరులు ఉన్నారు.

## ఉచిత పశువైద్య శిబిరం పెద్దవంగర మండలం పోచంపల్లి గ్రామం లో




**శుభ తెలంగాణ :** శనివారం రోజున జిల్లా పశుగణాభివృది సంస్థ (వరంగల్) మరియు పశుసంవర్ధక శాఖ విజయ డైరీ, %ఱఖ్మం% కంపెనీ వారు ఆధ్వర్యంలో పెద్దవంగర మండలం పోచంపల్లి గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 78 పశువులకు చికిత్సలు నిర్వహించి మినరల్ మిక్చర్ , నట్టల మందులు మరియు పేయ్యలు/పడ్డలకు గైనకాలజిస్ట్ మరియు డాక్టర్స్ ద్వారా మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో %ఋూణూ.జుూ% రఘుబాబు , మండల పశువైద్యాదికారి డాక్టర్ రాజశేఖర్ ,%ు==% డైరీ చైర్మన్ సమ్మయ్య గోపాల మిత్రులు వెంకన్న యాదవ్ , శేకర్ , యాకూబ్ , మధు ,మురళి, %ఱఖ్మం% కంపెనీ రిప్రెసెంటేటర్ లవన్ కుమార్ , గోపమిత్ర సూపరవైజర్ అనిల్,బిక్షపతి మరియు పాడి రైతులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన: స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**శుభ తెలంగాణ :** ఎల్బీనగర్ నియోజకవర్గం హయత్ నగర్ డివిజన్ పరిధిలో రంగనాయకుల గుట్ట, సీతారాంపురం కాలనీలో శనివారం స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయా కాలనీలలో చేపడుతున్న పరిశుద్ధ నిర్వహణ పనులను పరిశీలించారు. పారిశుద్ధ్య కార్మికులు తమ విధులను సక్రమంగా నిర్వహించకపోవడం వల్ల ఆయా కాలనీలలో చెత్తాచెదరాలు పేరుకుపోతున్నయన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## మండల అధ్యక్షుని పుట్టినరోజున రక్తదాన శిబిరం.



**శుభ తెలంగాణ :** కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నునావత్ రమేష్ నాయక్ జన్మదిన వేదుకలు ఘనంగా జరుపుకున్నారు. కార్యకర్తలు అందరూ కలిసి రమేష్ నాయక్ కు శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేసి ఆయనకు తినిపించడం జరిగింది.సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రముఖులు అందరు రమేష్ కు శుభాకాంక్షలు తెలిపి రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. పుట్టినరోజు జరుపుకున్న రమేష్ నాయక్ మాట్లాడుతూ దానాలలో కల్ల రక్తదానం మహా గొప్పదని అందరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కండి అని రమేష్ నాయక్ కార్యకర్తలందరికీ పిలుపునిచ్చారు.కార్యకర్తలు కూడా రక్తదాన శిబిరంలో పాల్గొని సహాయ సహకారాలు ఇతరులు పొందే విధంగా కార్యకర్తలు ముందుంటామని వారన్నారు.బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి, జిల్లా నాయకులు అమరేందర్ రెడ్డి, రాష్ట్ర మైనారిటీ సెల్ నాయకుడు యాకూబ్ పాషా, ఉమ్మడి జిల్లా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు వేం వాసుదేవ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బీరం శ్రీపాల్ రెడ్డి, టౌన్ అధ్యక్షుడు రాసమళ్ల యాకయ్య, మండల ఎస్టి సెల్, ఎస్సీ సెల్, మైనారిటీ సెల్ అధ్యక్షులు గుగులోత్ బాలు నాయక్, శంకర్, సయ్యద్, బ్లాక్ అధికార ప్రతినిధి శివరాత్రి సంపత్, బ్లాక్ ప్రధాన కార్యదర్శి కామగాని చంద్రమౌళి, బీమగాని శ్రీనివాస్, సిటీ యూత్ ప్రెసిడెంట్ మండల మల్లేష్, మండల నాయకులు కన్నెబోయిన వెంకన్న, రసూల్, రాసమల్ల రాములు,తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద వివాహానికి సహకరించిన దరువు అంజన్న మిత్ర బృందం...



**శుభ తెలంగాణ :** ఆడపిల్లకు జన్మనివ్వాలంటే ఆలోచించే నేటి సమాజంలో ఆడబిడ్డకు పెళ్లి చేయాలంటే తల్లిదండ్రులకు గుండెల మీద పెనుబారంగా మారుతున్న కాలంలో నిరుపేద వధువు వివాహానికి నింగి నేల మేము సైతం సోషల్ ఆర్గనైజేషన్, 1992–1993 రాయపోల్ పదవ తరగతి బ్యాచ్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని ఓయు జేఏసీ చైర్మన్,ప్రజా కవి,గాయకులు, దరువు అంజన్న అన్నారు. శుక్రవారం దౌల్తాబాద్ మండలం దొమ్మట గ్రామంలో నిరుపేద ముస్లిం వధువుకు వివాహానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దౌల్తాబాద్ మండలం దొమ్మట గ్రామానికి చెందిన దూదేకుల హమీద్ కూతురు సానియా బేగం వివాహం చేయడానికి ఎంతో ఇబ్బంది పడుతున్నారని,వీరిది పూట పూటకు కాయకష్టం చేసుకుని బతుకులు వెళ్లదీస్తున్న నిరుపేద మైనారిటీ కుటుంబం.అలాంటి దీనస్థితిలో ఒక ఆడబిడ్డ పెళ్లి చేయడం తల్లిదండ్రులకు స్తోమతకు మించి శాపంగా మారిందన్నారు.పొట్టకూటి కోసం హమీద్ చిన్న సైకిల్ పంక్చర్ షాప్ నడుపుకుంటూ జీవనం సాగిస్తుంటాడు.గత కొద్ది రోజులుగా హమీద్ తీవ్ర అనారోగ్యానికి గురి కావడం, ఒక కిడ్నీ ఫెల్యూర్ కావడంతో కుటుంబ పోషణ భారమైందన్నారు.వీరికి సెంటు భూమి కూడా లేకపోవడం,
నివాసం ఉండే పూరి గుడిసె గతంలో ప్రమాదవశత్తు దగ్ధం కావడంతో ఇటీవల కూతురు వివాహం చేయడానికి డబ్బులు లేకపోవడంతో ఐదు నెలల క్రితమే నిశ్చితార్థం జరిగిన, ఆర్థిక స్తోమత లేక పెళ్లి చేయలేకపోయారని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజాసేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ సమాచారం మేరకు తమ వంతు సహకారంగా 41 వేల రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగిందన్నారు.ఇంకా మానవతావాదులు ఎవరైనా నిరుపేద యువతీ వివాహానికి సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్, ప్రధాన కార్యదర్శి పుట్ట రాజు, ఉపాధ్యక్షులు ముబాషిర్, జర్నలిస్టులు బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## దాతృత్వం చాటుకున్న సుభాష్ చంద్రబోస్



**శుభ తెలంగాణ :** బీఎస్పీ మండల అధ్యక్షుడు తగరం సుభాష్ చంద్రబోస్ నిరుపేద కుటుంబాన్ని ఆపదలో ఆదుకొని తన దాతత్వాన్ని చాటుకున్నాడు. చౌటుప్పల్ మండలం కైతాపురం గ్రామానికి చెందిన పెరుమళ్ళ నాగేష్ ఇటీవల మృతి చెందాడు. నిరుపేద కుటుంబం కావడంతో తగరం సుభాష్ చంద్రబోస్ కుటుంబాన్ని ఆదుకోవాలని నిర్ణయించుకున్నాడు. మృతుని కుటుంబ సభ్యులకు క్వింటాల్ బియ్యం, 5లీటర్ల నూనె డబ్బా ను శనివారం తగరం సుభాష్ చంద్రబోస్ అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కొలుకులపల్లి వెంకటేష్, తగరం నితీష్, కొలుకులపల్లి రవి, తగరం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరులో కెటిఆర్ సభకు భారీ ఏర్పాట్లు

**12వేల మందితో తొర్రూరులో భారీగా బైకు ర్యాలీ**

**తొర్రూరులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**

**కొడకండ్లలో మినీ టెక్స్ టైల్ పార్క్ కు శంకుస్థాపన**

**పాలకుర్తిలో 50 పడకల వైద్యశాలకు శంకుస్థాపన**

**అనంతరం తొర్రూరులో భారీ బహిరంగ సభ**

**పెద్ద వంగర మండల పార్టీ ముఖ్య నేతలతో ఎర్రబెల్లి దయాకర్ రావు సమావేశాలు**

**శుభ తెలంగాణ :**
రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, చేనేత, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి, బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఈ నెల 9వ తేదీన పాలకుర్తి నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఆయన రాక సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నారు. తొర్రూరులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, కొడకండ్లలో మినీ టెక్స్ టైల్ పార్క్ కు శంకుస్థాపన, పాలకుర్తిలో 17 కోట్ల 50 లక్షల వ్యయంతో నిర్మించనున్న 50 పడకల వైద్యశాలకు శంకుస్థాపనలు కెటిఆర్ చేతుల మీదుగా జరగనున్నాయి. ఇదే సందర్భంగా తొర్రూరులో 20వేల మందితో భారీగా బహిరంగ సభ నిర్వహించనున్నారు. అంతకు ముందు 12వేల మందితో తొర్రూరులో భారీగా బైకు ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించారు. ఈ మేరకు శనివారం మంత్రి, తొర్రూరులో గల ఖమ్మం హై వే రోడ్డు పక్కన, పాలకేంద్రం సమీప స్థలాన్ని కలెక్టర్ శశాంక్ తో పరిశీలించారు. అలాగే తొర్రూరు, పెద్ద వంగర, రాయపర్తి మండలాల్లో ముఖ్య



నేతలు, పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో మంత్రి సమీక్ష సమావేశాలు నిర్వహించారు.
ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ, 9వ తేదీన మంత్రి కెటిఆర్ రావడానికి అంగీకరించారు. వారి చేతుల మీదుగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరగనున్నాయి. ఆయా కార్యక్రమాల తర్వాత బైకు ర్యాలీ, బహిరంగ సభలు ఉంటాయి. నియోజకవర్గ వ్యాప్తంగా భారీగా ప్రజలు తరలి రావడానికి సిద్ధంగా ఉన్నారు. కానీ, కేవలం 20వేల మందితోనే సభ నిర్వహించాలని నిర్ణయించాం. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లన్నీ ఘనంగా జరుగుతున్నాయి. పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని మంత్రి పిలుపునిచ్చారు. అయితే, పాలకుర్తి నియోజకవర్గ ప్రజల చిరకాల వాంఛలైన ముఖ్య కార్యక్రమాలకు కెటిఆర్ చేతుల మీదుగా శంకుస్థాపనలు జరుగుతున్నాయి. ఇది ఈ ప్రాంత ప్రజలు చేసుకున్న అదృష్టం అని అన్నారు. ఆయా సమీక్ష సమావేశాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## 2వ వార్డులో మహిళలకు బతుకమ్మ చీరల పంపిణీ చేసిన: చైర్ పర్సన్ చెవుల స్వప్న చిరంజీవి..



**అబ్దుల్లాపూర్మెట్, శుభ తెలంగాణ :**అబ్దుల్లాపూర్మెట్ మండలం పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులో మహిళలకు బతుకమ్మ చీరలను పెద్ద అంబర్పేట్ మున్సిపల్ చైర్ పర్సన్ చెవుల స్వప్న చిరంజీవి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు చర్లపల్లి శంకరయ్య, గ్రామ పెద్దలు కొత్తపెల్లి నరసింహారెడ్డి, రామచందర్ రెడ్డి, బండ్లగూడ శ్రీనివాస్ గౌడ్, నడికుడి బిక్షపతి, కొత్తపల్లి బాల్రెడ్డి, గూడెపు శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ సిబ్బంది, మహిళలు, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలి.



**శుభ తెలంగాణ :**మహబూబాబాద్ జిల్లా బయ్యారం:..మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం లో పోరాడిన ఉద్యమకారులకు వెంటనే ప్రభుత్వం తగు న్యాయం చేస్తూ... సరైన గుర్తింపు ఇవ్వాలని తెలంగాణ ఉద్యమ కారులు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మండల కేంద్రంలో  ఏర్పాటు చేసిన సమావేశం లో వారు మాట్లాడుతూ కెసిఆర్ పిలుపు మేరకు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని ఉద్యమాన్ని ముందుకు తీసుకొని పోయమని అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కు వ్యతిరేకం గా భద్రాచలం జరిగిన సభను ఆంధ్ర వలస వదులు విచ్చిన్నం చేయాలని ఎన్నో కుట్రలు చేసిన  బయ్యారం మండలం నుండి వందలది లారీలలో జనాన్ని కదిలించి సభను సకస్సెస్ చేసిన ఘనత బయ్యారం ది.ఉమ్మడి ఖమ్మం జిల్లా లో తెలంగాణ ఊసే లేని సమయంలో బయ్యారం మండలం లో జడ్పీటీసీ తో పాటు ఎంపీటీసీ లు, సర్పంచ్ లను గెలించుకున్న ము.. ఉద్యమం లో భాగంగా వందలది మంది పై అనేక అక్రమంగా కేసులు బనాయించి సంవత్సరాల తరబడి జైలు జీవితం గడిపి ఉద్యమాలను ముందుకు తీసుకుపోయిన ఉద్యమకారులని తెలంగాణ ప్రభుత్వం గుర్తించకపోవడం చాలా బాధాకరం. ఇకనైనా ప్రభుత్వం ఉద్యమకారులని గుర్తించి ఆదుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో నాఇని శీను, తోట శ్రీను, ఆవుల లింగయ్య, అల్లం వెంకన్న, శేపూరి శ్రీను, షేక్ దస్తగిరి, అడిదల వీరభద్రం, మీసాల వెంకటయ్య, గూగుల్ శ్రీను, వేల్పుల యలాద్రి, కన్నయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గవర్నమెంట్ స్కూల్లో చదివి పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగం సంపాదించిన సిద్ధప్ప

**శుభ తెలంగాణ :**మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలోని కుసంగి గ్రామానికి చెందిన  బాలసాయిని అర్జున్ కుమారుడు బాలసాయిని సిద్దప్ప ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు ప్రభుత్వ స్కూల్లో చదువుకొని, డిగ్రీ కళాశాల జోగిపేట లో చదువుకుని, కాలినడక గా చింతకుంట వరకు ప్రతి రోజూ 6 కిలో మీటర్లు వెల్లి పోలీస్ ఉద్యోగం సాధించాడు. మనం సాధించగలగాలి అనుకుంటే ప్రైవేటు స్కూల్లోనే కాదు గవర్నమెంట్ స్కూల్లో కూడా చదివి ఉద్యోగాలు తెచ్చుకోగలుగుతామని బాలుసాయిని సిద్దప్ప తెలిపారు. మా అమ్మ నాన్న  అర్జున్ వ్యవసాయం చేస్తూ కూలి పనికి వెళ్తూ నన్ను చదివించారు. నా మీద నమ్మకం పెట్టుకొని కష్టపడి చదివించారు వాళ్ళ నమ్మకాన్ని నిలబెట్టి ప్రభుత్వ స్కూల్లో చదువుకొని సివిల్ లో పోలీస్ ఉద్యోగం కు ఎన్నికైనందుకు నాకు సంతోషంగా ఉందని తెలిపారు. నాతో పాటు మా అమ్మ నాన్న మా కుటుంబ సభ్యులు సంతోషంగా ఉన్నారు. నేను ఈరోజు సివిల్ లో పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించానంటే నా స్నేహితుల సలహాలు తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఈ స్థాయికి వచ్చానని అన్నారు.
బాలసాయిని సిద్దప్ప మా కుసంగి గ్రామం నుండి సివిల్ ర్యాంకులో పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగం సంపాదించినందుకు, కుసంగి గ్రామస్తులు మరియు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.



## బతుకమ్మ చీరలను పంపిణీ చేసిన. సర్పంచ్ మస్తాన్.



**శుభ తెలంగాణ :**కురవి మండలం రాజోలు గ్రామపంచాయతీ లో  బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించిన స్థానిక సర్పంచ్ మస్తాన్  ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ కానుకగా ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా బతుకమ్మ చీరల పంపిణీ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేయడం జరుగుతుం దని గ్రామంలో ప్రతి ఒక్క ఆడపడుచులు బతుకమ్మ చీరలు తీసుకోవాల్సిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో కురివి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తోట లాలయ్య, ఉప సర్పంచ్ అనుష, గ్రామ పార్టీ అధ్యక్షులు  వీరేందర్ , మాజీ ఎంపీటీసీ ఉపేందర్, యాదగిరి,  ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్దే లక్ష్యం..

- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి, కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి..

**ఎల్బీనగర్,  శుభ తెలంగాణ :**ఎల్బీనగర్ నియోజకవర్గం బి.యన్.రెడ్డి.నగర్ డివిజన్ లో సుమారు 9 కోట్ల 21లక్షల 30 వేల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. పలు కలనీలు గాయత్రి నగర్ ఫేస్ 2, ఫేస్ 3 ఫేస్ 4 కాలనీలలో డ్రైనేజీ లైన్స్ కోసం శంకుస్థాపన, శ్రీ గాయత్రి నగర్ కాలనీలో డ్రైనేజీ లైన్స్ కోసం శంకుస్థాపన, భవాని ఎన్క్లేవ్ కాలనీలో డ్రైనేజీ లైన్స్ కోసం శంకుస్థాపన, గాయత్రి నగర్ బ్యాంక్ కాలనీ – డ్రైనేజీ లైన్స్ కోసం శంకుస్థాపన, గాయత్రీ నగర్ – మారుతీ నగర్ కాలనీలో డ్రైనేజీ లైన్స్ కోసం శంకుస్థాపన, వెంకటేశ్వరా కాలనీలో డ్రైనేజీ లైన్స్ కోసం శంకుస్థాపన, బృందావన్ మిడౌస్ (జక్కిడి నగర్ –జక్కిడి రాంచంద్రా రెడ్డి ) కాలనీలో డ్రైనేజీ లైన్స్ కోసం శంకుస్థాపన, శ్రీ సిద్ధి వినాయక హిల్స్ కాలనీలో డ్రైనేజీ లైన్స్ కోసం శంకుస్థాపన, సామ నగర్ కాలనీలో డ్రైనేజీ లైన్స్ కోసం శంకుస్థాపన, ఆఫీసర్స్ కాలనీలో డ్రైనేజీ లైన్స్ కోసం శంకుస్థాపన, గౌతమి నగర్ కాలనీలో డ్రైనేజీ లైన్స్ కోసం శంకుస్థాపన, గాంధీ నగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం శంకుస్థాపన, దుర్గా సాయి నగర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం కోసం శంకుస్థాపన, ఎస్.కె.డి నగర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం కోసం శంకుస్థాపన, సాగర్ హౌసింగ్ కాంప్లెక్స్ ఫేస్ 1 కాలనీలో  హెచ్ఎండిఏ పార్క్ ప్రారంభం, కమ్యూనిటీ హాల్ ప్రారంభం, డ్రైనేజీ లైన్స్ శంకుస్థాపన, చైతన్య నగర్ కాలనీలో కమ్యూనిటీ హాలు మొదటి అంతస్తు నిర్మాణం కోసం శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్దే తన లక్ష్యం అని తెలిపారు. నియోజకవర్గంలో ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు. వేల కోట్ల రూపాయలతో ఈ నియోజకవర్గన్నీ అభివృద్ధి చేసి ఒక రోల్ మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజలకిచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకున్నాను. అనితర సాధ్యమైన రిజిస్ట్రేషన్ సమస్యను 118 జీఓ తో పరిష్కరించము అని తెలిపారు. వేలకోట్లతో ఎల్బినగర్, సాగర్ రోడ్డు లో ఫ్లై ఓవర్లు, అండర్ పాస్ లు, స్కైఓవర్లు నిర్మాణం చేశామని తెలిపారు. ప్రజలంతా చర్చించుకొని తనను మరోసారి ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ బారాస పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ అనిల్ చౌదరి, సామ బుచ్చిరెడ్డి, శ్రీధర్ గౌడ్, ఉమేష్ గౌడ్, శివశంకర్, మువ్వ సతీష్, గడ్డం మల్లేష్, పొగుల రాంబాబు, రాఘవేంద్రరావు, డివిజన్ పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, పలు విభాగాల కమిటీ సభ్యులు, మహిళలు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు, వివిధ కాలనీ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని కోరిన.

- కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డాక్టర్ రమేష్ నాయక్
- నియంతృత్వ పాలనను తరిమికొట్టాలంటే ఐకమత్యంగా పోరాడాలని వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు..



**శుభ తెలంగాణ :**
డోర్నకల్ మండలం జోగ్య తండా గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ రమేష్ నాయక్ మాట్లాడుతూ మన నీళ్ళు, నిధులు, మన నియామకాలు అంటూ తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో సకల జనులు కలిసి చేసిన పోరాటంలో తెలంగాణ తల్లి సోనియమ్మ తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే, ధనిక రాష్ట్రాన్ని అప్పుల కూబిలోకి నెట్టి, అప్పుల రాష్ట్రాన్ని చేశారని, మన తలాపున ఉన్న నీటిని, ఇసుకను దొంగతనంగా తరలించారు తప్ప మనకు ఎలాంటి నిధులు, నియామకాలు, నీళ్ళు ఇవ్వలేదని అన్నారు. ఈ రాష్ట్రాన్ని దోచుకుని కల్వకుంట్ల కుటుంబం అభివృద్ధి చెందింది కానీ, ప్రజలు మాత్రం నష్టపోయారని అన్నారు. అందుకే డోర్నకల్ నియోజకవర్గంలో ప్రతి గ్రామం ప్రతితండ ఇంటింటికి వెళ్లి ఆరు గ్యారెంటీ కార్డులను గురించి ప్రజలకు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేసి, కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని, కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని, అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోపు ఆరు గ్యారంటీలను అమలుపరుస్తం అని అన్నారు. మహిళలకు ప్రధాన పీట వేస్తూ మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, అర్హులైన ప్రతి ఒకరికి ఇందిరమ్మ ఇండ్ల కొరకు 5 లక్షల సాయం మరియు ఇండ్ల స్థలం లేని వారికి 250 చదరపు గజాల ఉచిత స్థలం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా 10లక్షల వరకు ఉచిత వైద్యం, విద్యార్థుల ఉన్నత చదువులకు 5 లక్షల వరకు ఉచితం, గృహ జ్యోతి ద్వారా ప్రతి మహిళకు నెలకు 2500/- రూపాయలు ఇస్తాం అని, ప్రతి ఇంటికి 200 యూనిట్ల వరకు కరెంట్ ఉచితంగా ఇస్తాం అని అన్నారు. ఎస్.ఎస్టీ లకు బ్యాంకుతో సంబంధం లేకుండా 12 లక్షల రూపాయల ఫుల్ సబ్సిడీ ఇస్తాం అని, అలాగే ఎస్.ఎస్టీ లకు 6 లక్షల రూపాయలతో ఇల్లు నిర్మిస్తాం అని అన్నారు. ఇవి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచిన 100 రోజుల్లోపే అమలవుతాయని, కర్ణాటక రాష్ట్రంలో అమలవుతుంది అని, రేపు తెలంగాణ రాష్ట్రంలో కూడా అమలవుతుంది అని అన్నారు. అందుకే ప్రతి ఒక్క కార్యకర్త చిత్తశుద్ధితో పని చేసి, కాంగ్రెస్ గెలుపు కోసం పని చేయాలని సూచించారు.

## గవర్నమెంట్ స్కూల్లో చదివి ఏ.ఆర్ కానిస్టేబుల్ గా మెట్టు దుర్గయ్య ఎన్నిక

**శుభ తెలంగాణ :** జిల్లా టేక్మాల్ మండల పరిధిలోని ఎలా కుర్తి గ్రామానికి చెందిన మెట్టు దుర్గయ్య. ఒకటవ తరగతి నుండి డిగ్రీ వరకు ప్రభుత్వ స్కూల్లో చదువుకొని ఏఆర్ కానిస్టేబుల్ గా ఎన్నికయ్యాడు మనం సాధించగలగాలి అనుకుంటే ప్రైవేటు స్కూల్లోనే కాదు గవర్నమెంట్ స్కూల్లో కూడా చదివి ఉద్యోగాలు తెచ్చుకోగలుగుతామని మెట్టు దుర్గయ్య తెలిపారు మా అమ్మ నాన్న. అంజమ్మ.. లింగయ్య వ్యవసాయం చేస్తూ కూలి పనికి వెళ్తూ నన్ను చదివించారు. నా మీద నమ్మకం పెట్టుకొని కష్టపడి చదివించారు వాళ్ళ నమ్మకాన్ని నిలబెట్టి ప్రభుత్వ స్కూల్లో చదువుకొని ఏఆర్ కానిస్టేబుల్ గా ఎన్నికైనందుకు మా తల్లిదండ్రులకు రుణపడి ఉంటాను అని తెలిపాడు

## ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ

శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉషా దయాకర్ రావు




**శుభ తెలంగాణ :**పెద్దవంగర మండల కేంద్రంలో శనివారం రోజున ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నాల్గవ బ్యాచ్ రెండవ సెంటర్ ను ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించినరాష్ట్ర పంచాయతీరాజ్  మరియు %=ఔా% శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు  సతీమణి ఎర్రబెల్లి చారిటబుల్ చైర్మన్ శ్రీమతి ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు.ఈ కార్యక్రమంలో %వీ్రా% ఈదురు రాజేశ్వరి,%గ్రాుజ% శ్రీరామ్ జ్యోతిర్మయి,మండల %దీ=ా% పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థాన చైర్మెన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, సర్పంచ్ వెనకదాసుల లక్ష్మి, %వీ్రుజ% ఏదునూరి  శ్రీనివాస్, మండల నాయకులు శ్రీరామ్ సుదీర్,  పెద్దవంగర %దీ=ా% గ్రామ పార్టీ అధ్యక్షులు బోనగిరి లింగమూర్తి, ఉపసర్పంచ్ శ్రీరాం రామ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

## దేవాలయ నిర్మాణం కోసం విరాళం అందించిన ముద్దసాని కిరణ్ కుమార్ రెడ్డి



**శుభ తెలంగాణ :**వలిగొండ మండలంలోని నాతాళ్ళగూడెం గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ నిర్మాణం కోసం శనివారం రోజున మత్స్యగిరి గుట్ట మాజీ చైర్మెన్ ముద్దసాని కిరణ్ రెడ్డి దేవస్థాన కమిటీ సభ్యులకు 25000 రూపాయలను విరాళముగా అందించడం జరిగింది . ఈ కార్యక్రమంలో నాతళ్ళగూడెం ఎంపీటీసీ మోటే నర్సింహా, మాజీ ఎంపిటిసి ఉద్దగిరి భాస్కర్, కో ఆప్షన్ మెంబెర్ ఉద్దగిరి శంకరయ్య, బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు ఉద్దగిరి సైదులు, మస్కు నర్సింహా, మాజీ వార్డ్ మెంబర్ ఉద్దగిరి సంజీవ పొట్టోళ్ళ ఎట్టయ్య, పొట్టోళ్ళ రామనర్సింహా, మస్కు నర్సింహా,సుక్క కిషన్,మరియు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే కిషోర్





**శుభ తెలంగాణ :** తుంగతుర్తి శాసనసభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్ ఆదేశాలతో అనాధ బాలలు ఉడుగు హర్షవర్ధన్ (7) ఉడుగు తన్వీష్ కుమార్(5) లకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయింపు. జాజిరెడ్డిగూడెం మండలం అడివేముల గ్రామంలో గత నాలుగు సంవత్సరాల క్రితం తండ్రి ఉడుగు రాములు మరణించారు, అప్పటినుండి తల్లి ఉడుగు జాన్సీ మతి స్థిమితం కోల్పోయి జాడ లేదు.ఇద్దరు చిన్నారులు ఉడుగు హర్షవర్ధన్, ఉడుగు తన్వీష్ కుమార్ నానమ్మ సంరక్షణలో అనాథలు గా జీవిస్తున్నారు.కనీసం ఉండడానికి ఇల్లు లేని విషయం తెలుసుకున్న తుంగతుర్తి ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్ వారి డబుల్ బెడ్రూం కేటాయించుటకు ఆదేశించినారు.ఈ నిర్ణయానికి గ్రామ సభలో గ్రామస్థులు అందరు ఏకగ్రీవంగా చప్పట్లతో ఆమోదం తెలిపినారు మరియు చొరవ తీసుకున్న గౌరవ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ కి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపినారు.

## కేర్చిపల్లి గ్రామంలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం

- సర్పంచ్ మద్దెల మంజుల ఆధ్వర్యంలో
- కెసిఆర్ కి కృతజ్ఞతలు తెలిపిన గ్రామ ప్రజలు



**శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లోని కేర్చిపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రతి సంవత్సరం మాదిరిగానే ముఖ్యమంత్రి కేసీఆర్ దసరా కానుకగా ఆడపడుచుల కోసం బతుకమ్మ చీరలు బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి ఆడపడుచుల కోసం బతుకమ్మ చీరలు దసరా కానుకగా అందించారు. ఈ సందర్భంగా భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సారధ్యంలో వలిగొండ మండలం కేర్చిపల్లి సర్పంచ్ మద్దెల మంజుల చేతుల మీదుగా ఆడపడుచులకు శనివారం రోజున బతుకమ్మ చీరలు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి కేర్చి పల్లి గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై బతుకమ్మ చీరలను ఆతిద్యంగా స్వీకరించారు ఈ సందర్భంగా ప్రతి ఏటా తమకు చీరలు పంచుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డికి గ్రామ సర్పంచ్ మద్దేల మంజుల వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# మండలంలో పలు అభివృద్ధి పనుల శిలాఫలకాలను ఆవిష్కరించిన మంత్రి

**శుభ తెలంగాణ :** మహబూబాబాద్ జిల్లా బయ్యారం:.. మండలంలో పలు అభివృద్ధి పనులకు గిరిజన శిశు సంక్షేమ శాక మంత్రి సత్యవతి రాథోడ్ శనివారం శిలాఫలకాలను ఆవిష్కరించారు. మండలంనకు ఐటిడిఏ, ఆర్ అండ్ బిశాఖ నుండి మొత్తం నిధులు సుమారుగా 30 కోట్లు మంజూరి అయినట్లు సమాచారం .ఉప్పలపాడు బ్రిడ్జి నుండి బయ్యారం మెయిన్ రోడ్డు వరకు 11 కోట్ల అంచనా తో ఆర్ అండ్ బిరోడ్డు పనులకు , బయ్యారం ఎంపిడిఓ ఆఫీసునుండి జగ్గతండా వరకు బిటి రోడ్డు, ఉప్పలపాడు పంచాయితిలోని మాన్యా తండానుండి వెకట్రాం పురం గ్రామ రోడ్డును కలుపుతూ కొరవి మండలం బంచరాయితండా బిటి రోడ్డు నిర్మాణ పనులు, బయ్యారం ఎన్ హెచ్ రోడ్డు కలుపుతూ గుంపెల్ల గూడెం వరకు బిటి రోడ్డు , కొత్తగూడెం తండా నుండి మెయిన్ రోడ్డు వరకు బిటి రోడ్డు , మిర్యాల పెంట నుండి కొత్త లక్ష్మీపురం వరకు బిటి రోడ్డు పనులకు సుమారుగా 9 కోట్ల 97లక్షల 25 వేల రూపాయలు ఇతర అభివృద్ధి పనులకు శిలా ఫలకాలను ఆవిష్కరించారు . ఈ సందర్బంగా మంత్రిని మండల వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలు ఇంటి స్థలాలు ఇవ్వాలని అడగడంతో మంత్రి సానుకూలంగా స్పదించి పనులు అయ్యే విదంగా చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణప్రభుత్వంలో గత ప్రభుత్వ హాయంలో ఖర్చు చేయని నిధులను మండల అబివృద్ధికి నిధులు ముఖ్యమంత్రి కేసిఆర్ ఇచ్చారని అభివృద్ధి ప్రభుత్వానికి మరోసారి పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు శాసన సభ్యులు బాణోత్ హిరిప్రియ , ఎంపి మాలోత్ కవిత, ఐటిడిఏ ఏఇ శ్రీను , ఆర్ అండ్ బిఆశాక ఏఇ అనిల్, మండల అద్యక్షుడు తాత గణేష్ , సొసైటి చైర్మన్ మూల మధూకర్ రెడ్డి , సర్పంచ్ కోటమ్మ, ఎంపిటిసిలు , వార్డు సభ్యులు ఇతర ప్రజాప్రతినిధులు, తహశీల్దార్ ఇమ్మానియల్, ఎంపిడిఓ సత్యనారాయణ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.



## 50,000 వేల ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్





**శుభ తెలంగాణ :** తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల (ఆర్సి ఆర్సి ) లో ఈనెల 13 తేదీ నుండి16 తేదీ వరకు నిర్వహించే గురుకుల పాఠశాల జోనల్ స్పోర్ట్స్ మీట్ క్రీడోత్సవాల నిర్వహణకు తుంగతుర్తి శాసనసభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్ తనవంతు సహాయంగా 50,000 (యాభై వేల) రూపాయల ఆర్థిక సహాయం అందించారు.ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్ పంపించిన ఆర్థిక సహాయాన్ని ప్రిన్సిపల్ శ్యామలత కి అందించిన ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ ,డీసీఎంస్ డైరెక్టర్, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్. గురుకుల పాఠశాల జోనల్ స్పోర్ట్స్ మీట్ క్రీడోత్సవాల నిర్వహణకు 50,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం పంపించిన ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్ కి పాఠశాల/ కళాశాల తరఫున ప్రిన్సిపాల్ శ్యామలత హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# సర్పంచ్ కనుసనల్లోనే గృహ లక్ష్మీ పథకం ఎంపికలు..?

**రోడ్డున పడ్డ అనాధలు.. ఇల్లు పెట్టమని సర్పంచ్ ను వేడుకున్న కనుకరించలే..**

**గృహలక్ష్మిలో సర్పంచి చేతివాటం..?**

**పూరిగుడిసే, పెంకటిల్లకు మొండి చెయ్యి.. భవంతులు, భూమి ఉన్నవారికి ప్రాధాన్యత**

**శుభ తెలంగాణ :**సర్పంచి చేతివాటం ప్రదర్శించి తన అన్యాయులకే ప్రాధాన్యత కల్పించిన సంఘటన మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం రామన్నగూడెం గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలకు వెళ్తే.. గ్రామంలో నిరుపేద కుటుంబాలకు చెందిన అనాధలు, ఒంటరి మహిళలు, పూరిగుడిస పెంకటిల్లు కలిగిన పేదలకు గృహలక్ష్మిలో తీవ్ర అన్యాయం జరిగిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో పార్టీకి అనుకూలంగా ఉన్నవారికి ప్రాధాన్యత కల్పించడంతో సర్పంచ్ చేతివాటం ప్రదర్శించినని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇదే గ్రామానికి చెందిన జోగి అగండమ్మ కొడుకు కోడలు గత ఆరు సంవత్సరాల క్రితం మరణించారు. ఆమె ఆ కుటుంబానికి పెద్దదిక్కుగా ఉంటూ మనవాళ్లను చూసుకుంటుంది. గత కొన్ని రోజుల క్రితం ఆమె పక్షవాతానికి గురై ఇంటికే పరిమితమయ్యారు. ఇదే సందర్భంలో గ్రామ సర్పంచ్ బోడపట్ల నరసయ్యను ఆయన ఆమె మనవడు జోగి సందీప్ గృహలక్ష్మి పథకంలో ఇల్లు పెట్టాలని అతన్ని వేడుకున్నాడు. అయినా కనికరించకుండా ఇల్లు, రెండు ఎకరాలు భూమి కలిగిన కుటుంబాలకు మొదటి ప్రాధాన్యతగా గృహలక్ష్మి పెట్టినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో సుమారు 18 మందికి గృహలక్ష్మి పథకం కింద మంజూరయ్యాయి. అందులో కొంతమందికి ఇండ్లు ఉన్నప్పటికీ స్థానిక సర్పంచ్ ఇల్లు మంజూరు చేశారు. దీనిపై గ్రామస్తులు మండిపడుతున్నారు. గృహలక్ష్మితో ఎన్నో ఆశలు పెట్టుకున్న పేద కుటుంబాలను అడియాశలైనాయని గ్రామస్తులు పేర్కొన్నారు. రామన్నగూడెం గ్రామంలో తల్లిదండ్రులు లేని అనాధలకు ఇల్లు ఇవ్వకపోవడంపై సర్పంచ్ తీరుపై గ్రామస్తులు, ప్రతిపక్ష సభ్యులు మండిపడుతున్నారు. ఇదే విషయంపై ఎంపీడీవో, జిల్లా కలెక్టర్ శశాంక స్పందించి చొరవ తీసుకొని అనాధలైన ఈ కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.


## తూప్రాన్ పేట్ లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



**శుభ తెలంగాణ :**మునుగోడు నియోజకవర్గములోని అన్ని గ్రామాలలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండల కేంద్రంలోని తూప్రాన్ పేట్ గ్రామంలో హెచ్ఎండిఏ నిధులు 45 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మహిళా భవనం నిర్మాణం పలు అభివృద్ధి పనులకు శనివారం ఆయన పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో తూప్రాన్ పేట్ గ్రామానికి ఎస్డిఎఫ్ నిధుల నుంచి సుమారు 25 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చక్రం జంగయ్య, ఉపసర్పంచ్ బాలామణి మాధవరెడ్డి, మాజీ సర్పంచ్ అల్మాస్ పేట కృష్ణయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు యాదగిరి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రజా చైతన్య యాత్రను విజయవంతం చేయండి

మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్



**శుభ తెలంగాణ :**చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని రాజీవ్ స్మారక భవనంలో శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకుల ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చౌటుప్పల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోయ దేవేందర్ పాల్గొని మాట్లాడుతూ దొరల రాజ్యాన్ని గద్దె దించడానికి, ప్రజా సమస్యలను తెలుసుకోవడం కొరకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి చల్లమల్ల కృష్ణారెడ్డి చేపడుతున్న ప్రజా చైతన్య యాత్ర ఆదివారం చౌటుప్పల్ మండలంలోని ధర్మోజి గూడెం గ్రామం నుండి ప్రారంభమై మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో కొనసాగుతుందని తెలిపారు. మండల కేంద్రంలోని ప్రతి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రజా చైతన్య యాత్ర విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోయ రామచంద్రం, చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, మండల ఉపాధ్యక్షులు విజయ్, ప్రధాన కార్యదర్శి దోర్నాల శ్రీనివాస్, ఎర్ర విక్రమ్ గౌడ్, కోశాధికారి ఏనుగు రవీందర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఢిల్లీ చంద్రకళా రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాదగొని శేఖర్ గౌడ్, ఎన్ ఎస్ యు ఐ మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు రాచకొండ భార్గవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి తీగుళ్ల రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri ChandraShekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :ChandraShekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com